జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ గురువారం 19 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 56 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు



- ఉగాది సందర్భంగా బీజేపీ శ్రేణులకు కీలక సూచనలు చేసిన మాధవ్
- పూజలు నిర్వహించడంతో పాటు, కొత్త ఏడాది ఫలితాలను తెలిపే పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయాలి
- ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలి

**అమరావతి**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మాధవ్ ఆదేశించారు. ప్రతి కార్యాలయంలోనూ పురోహితులను పిలిపించి పూజలు నిర్వహించడంతో పాటు, కొత్త ఏడాది ఫలితాలను తెలిపే పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలని చెప్పారు. పార్టీ తరఫున గ్రామ దేవతలకు సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్నిచేపట్టాలని సూచించారు. డప్పు వాయిద్యాలు, ఊరేగింపులతో పండుగను జరుపుకుంటూ స్థానిక ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.



## రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు

- రాజ్యసభలో ప్రధాని మోదీ
- పదవీవిరమణ చేసిన ఎంపీలు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపు
- దేవెగౌడ, పవార్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన
- "సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు
- కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి.

# గత పాలకుల వల్లే ప్రాజెక్టు ఆలస్యం



- పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది
- వారిని గుండెల్లో పెట్టుకుంటాం: సీఎం చంద్రబాబు
- 21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం
- గత పాలకుల వల్లే ప్రాజెక్టు ఆలస్యం
- ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రాం వాల్ పనులు వారం రోజుల్లో పూర్తి

**అమరావతి**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, భూములు, ఇళ్లు త్యాగం చేసిన వారిని తమ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. వారి త్యాగఫలితంగానే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సాకారం అవుతోందని అన్నారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో పోలవరం నిర్వాసితులతో సమావేశమైన సీఎం, భూసేకరణ, పునరావాస ప్యాకేజీ కింద మూడో విడతగా రూ.226.61 కోట్ల - మిగతా3లో



## రూ.1000 ఈపీఎఫ్ పెన్షన్ ఒక జోక్

- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్?!
- 'ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదు
- కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలి'- కాంగ్రెస్ డిమాండ్

# దివ్యాంగులు.. విభిన్న ప్రతిభావంతులు



- సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు
- దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు సౌకర్యం
- దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

దివ్యాంగులు విభిన్న ప్రతిభావంతులు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు బుధవారం మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తో కలిసి దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. దివ్యాంగ శక్తి - మిగతా3లో









# తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం..!!



**జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరులోని కొత్తూరు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ ఆధ్వర్యంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు( నాని ), మైలవరం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,వుయ్యూరు నరసింహారావు,పజ్జూరు రవి,నీటి సంఘం అధ్యక్షులు బాదినేని సీతారామరాజు,వ్యవసాయ శాఖ అధికారి ప్రవళిక తదితరులు పాల్గొనగా, ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నలు ఆరుగాలం కష్టపడి చెమట ఓర్చి ప్రతి ఎకరం పండించిన పంట ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాదని...అందుకే రైతు సంక్షేమం కోసం,రైతుల అభ్యున్నతి కోసం,ముఖ్యమంత్రి రైతన్న మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అలాగే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా మన రాష్ట్రాన్ని భారతదేశంలో అగ్రగామిగా నిలిపేటందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీరు అందే విధంగా నీటి భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో ఏ పంటలకు డిమాండ్ ఉందో..!! ఎగుమతులకు అవకాశం ఉందో..!! ఆ పంట,ఆ సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అలాగే అగ్రిటెక్ విధానంతో సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండించాలని అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ విధానం ద్వారా రైతు పండించిన ప్రతి పంటకు తగ్గ విలువ రావాలని అలాగే ప్రతి రైతు పండించిన పంటకు విలువలు రావాలని, రైతుల పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కనబోయిన తిరుపతిరావు, కందుల విశ్వ కుమార్,బేతపూడి నరసయ్య, విలేజ్ అగ్రికల్చర్ అధికారి ప్రవళిక,బేతపూడి ఏసు, పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

### - వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:**జిల్లా ప్రజలకు ,అధికార యంత్రాంగానికి ,ప్రజాప్రతినిధులకు , వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ భారతీయ సంస్కృతి , సాంప్రదాయాలకు ప్రతిబింబమని ,ప్రతీ ఒక్కరూ ఈ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు. కొత్త లక్ష్యాలతో , కొత్త ఆశలతో ముందుకు సాగి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.పాడిపంటలతో ప్రతీ ఇల్లూ కళకళలాడుతూ ఉండాలని , ప్రతీ ఇంట ఆరోగ్యం , సంపద ,సంతోషం వెల్లువిరియాలని తెలిపారు.

# పోలీస్ కానిస్టేబుల్ నుండి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 18)** : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం పోలీస్ స్టేషన్ నందు గతంలో పనిచేసిన చాంద్ బాషా ఇటీవల విడుదలైనటువంటి గ్రూప్-2 ఫలితాలలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా విజయం సాధించడం జరిగింది. అతని విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే సాగింది. 2018 సంవత్సరం నుండి పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలి అన్న లక్ష్యంతో చదివి విజయం సాధించాడు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ నాన్నకు పక్షవాతం వచ్చి కుటుంబ భాధ్యతను చూస్తూ అతని అమ్మ ప్రోత్సహంతో చదివి ఈ విజయం సాధించడం ఎంతో గర్వంగా ఉందని తెలపడం జరిగింది. అతని విజయం పట్ల పెద్దవడుగూరు నా× ఆంజనేయులు మరియు స్టేషన్ సిబ్బంది పిలిపించి సన్మానించడం జరిగింది.

# నూకాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు చల్లగుండాలి-మాజీ మంత్రి ముద్రగడ

### -- కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ముద్రగడ కుటుంబ సభ్యులు



**కాకినాడ జిల్లా మార్చి 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు చల్లగుండాలని మాజీ మంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్ర గడ పద్మనాభంతో పాటు ఆయన కుమారుడు,ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు.అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి,వైసిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం,ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ కిర్లంపూడి నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో,భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని ఆశా భావం వ్యక్తం చేశారు.ఆలయానికి వచ్చిన ముద్రగడ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలి.





### రాజంపేట, ప్రొద్దుటూరు, మైదుకూరు పోలీస్ సబ్-డివిజన్ ల నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశా నిర్దేశం.

**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఎర్ర చందనం అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వేరు వేరుగా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ, స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల మహిళలు, బాలికలకు కలిగే వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జి.ఎం.ఎస్.కె ల భాగస్వామ్యంతో గ్రామాలలో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే, గస్తీ ని పెంచాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం, రాంగ్ రూట్ లో వెళ్లే భారీ, ఇతర వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, దొంగతనాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా లో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.

చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని,చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. శక్తి టీముల డే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు.ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. సమీక్షా సమావేశాల్లో ప్రొద్దుటూరు ఏ.ఎస్పీ విబు కృష్ణ, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్, రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, రాజంపేట, ప్రొద్దుటూరు, మైదుకూరు సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతోఫ ముందుకు వెళ్లాలి.

### సిఐ మంజునాథా.



**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి 18** :ళిదివ్యాంగులు జీవితంలో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథ్ వికలాంగుల సభను ఉద్దేశించి వికలాంగులకు తెలియజేశారు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజంలోని వ్యక్తులు సానుకూలంగా దయతో మెలగాలే గాని వారిని కించపరిచే విధంగా మాట్లాడకూడదని ఆయన ఆ ఇతరులకు తెలియజేశారు దేవుడు వీరికి అవయవాల లోపం ఉంది కానీ వీళ్లు ముందుకు వెళితే అన్ని విజయాలే వర్తిస్తాయని ఆయన దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడారు జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు మాట్లాడుతూ సుదీర్ఘ దివ్యాంగుల పోరాట ఫలితంగా ఒక్కొక్క డిమాండ్ ను దివ్యాంగులు నెరవేర్చుకుంటున్నారని ఇది రాబోవు రోజుల్లో దివ్యాంగులకుఅన్ని శుభ పరిణామాలే ఉంటాయని ఆయన తెలియజేశారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో త్వరలో దివ్యాంగులకు రిజర్వేషన్లు కూడా వర్తింపజేసే విధంగా కూటమి ప్రభుత్వము ముందుకు వెళుతుందని ఈ విషయంలో దివ్యాంగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కూడా ఆయన చెప్పారు త్వరలో దివ్యాంగులకు మూడు సెంట్ల స్థలం విషయంలో కూడా కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా ఆయనే తెలియజేశారు రాబోవు రోజుల్లో దివ్యాంగులు సుదీర్ఘ పోరాటానికి సిద్ధంగా ఉండాలని కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో దివ్యాంగ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య దివ్యాంగుల జిల్లా నాయకుడు రామన్న మండల నాయకులు అజీజు గోపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు 'ఉగాది' శుభాకాంక్షలు



### -- ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలి

### -- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్ష

**(ప్రజా జ్యోతి, జిల్లా ప్రతినిధి మార్చి 18) :** శ్రీపరాభవనామ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. తీపి, చేదు కల యికే జీవితమని.. షడ్రుచుల సమ్మేళనం ఉగాది పర్వదినమని తెలిపారు. శ్రీపరా భవనామ సంవత్సరంలో జిల్లా సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అన్నీ శుభాలే కలగా లని ఆకాంక్షించారు. పల్లెలు, పట్టణాలు కళకళలాడుతూ మన సంస్కృతి, సంప్ర దాయాలు నిత్యం వర్ధిల్లాలని అనంత పేరొ క్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని... ఇంటింటా ఆనందాలు, సిరిసంపదలు నిండాలని అభిలషించారు. ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**రాష్ట్ర ప్రజలకు ,అధికార యంత్రాంగానికి, కూటమి నాయకులకు , కార్యకర్తలకు రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరాభవ నామ సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని , కొత్త లక్ష్యాలతో , కొత్త ఆశలతో ముందు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని , ఈ పండుగ మరింత ఆనందాన్ని అందజేయాలని అన్నారు. ప్రతీ ఇల్లు కళకళలాడుతూ , అన్ని వృత్తుల వారికి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐ లోకేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు..



**కంబదూరు మార్చి 18 (ప్రజాజ్యోతి) న్యూస్ :** కంబదూరు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ లోకేష్ కుమార్ ను దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు బోయ రాజేష్ , వసంత్ కుమార్, మల్లాపురం దొణస్వామి లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. దివ్యా ంగులకు ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు అమలు పరిచి , హక్కులకు భంగం కలగకుండా చూడాలని వారు ఎస్ఐని ఈ సందర్భంలో కోరారు.అడ్డపేర్లతో పిలవడం ,దాడులకు పాల్పడటం, దౌర్జన్యాలకు దిగడం,అవమానాలకు గురి చేయడం వంటివి దివ్యాంగులపై జరగకుండా చూడాలని వారు ఎస్ఐ కి విన్నవించుకున్నారు. ప్రత్యేకించి దివ్యాంగులకు ప్రభుత్వాలు కేటాయించిన చట్టాలపై అవగాహన కల్పించి, సమాజంలో చులకన భావన లేకుండా చూడాలని వారు ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు.వారు విన్నవించుకున్న బాధలను,సమస్యలను క్షుణ్ణంగా విన్న ఎస్ఐ లోకేష్ స్పందిస్తూ అన్ని విధాలా అండగా పోలీసు వ్యవస్థ ఉంటుందని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని వారికి హామీ ఇచ్చారు.

# వద్దిరాలలో అంగరంగ వైభవంగా సుంకులమ్మ తిరునాళ్లు

### వెలుగుల అలంకరణలో మెరిసిన వద్దిరాల గ్రామం

### భక్తుల రాకపోకలతో కళకళలాడుతున్న సుంకులమ్మ జాతర

### సాంప్రదాయ వైభవంగా నిర్వహిస్తున్న సుంకులమ్మ తిరునాళ్లు

### దీపాల వెలుగులో భక్తులను ఆకట్టుకుంటున్న సుంకులమ్మ ఆలయం



**మార్చి18 ప్రజా జ్యోతి న్యూస్ (మైలవరం):** వద్దిరాల గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సుంకులమ్మ తిరునాళ్లు ఈ ఏడాది అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలోని ఆలయం మరియు ప్రధాన వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలతో, ప్రత్యేక అలంకరణలతో ముస్తాబు చేయడంతో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో కళకళలాడుతోంది.ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ప్రత్యేకంగా అలంకరించిన తోరణం భక్తులను ఆకట్టుకుంటోంది. రాత్రి వేళల్లో వెలిగించిన విద్యుత్ దీపాల కాంతిలో ఆలయం మరింత శోభాయమానంగా కనిపిస్తోంది. తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తున్నారు.గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తిరునాళ్ల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ పెద్దలు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, భోజన వసతి వంటి సదుపాయాలు కూడా కల్పించారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో భక్తుల రాకపోకలతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో తిరునాళ్లను జరుపుకుంటున్నారు.

# జి.కొండూరు మండలం అభివృద్ధి చెందాలంటే లీలా శ్రీనివాసరావు ఎంపీపీగా పోటీ చేయాలి...!

పలువురు టిడిపి కార్యకర్తలు వేడుకోలు...!



**.జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎంపీపీ ఎన్నికల్లో నెల్లూరు లీలా శ్రీనివాసరావు ఎంపీపీగా పోటీ చేయాలని జి.కొండూరు మండలం లో అత్యధిక మంది ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బహిరంగంగానే చెబుతుండటం విశేషంగా చెప్పవచ్చు..!!లీలా శ్రీనివాసరావు నీతి,నిజాయితీ మారుపేరుగా చెప్పడంలో అతియో శక్తి కాదు.తెలుగుదేశం పార్టీలో మండల ప్రజలకు నమ్మకమైన నాయకుడిగా కొనసాగుతున్నారు.లీలా శ్రీనివాసరావు సతీమణి నెల్లూరు శ్రీదేవి ప్రస్తుత కందులపాడు గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు.సర్పంచ్ గా శ్రీదేవి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు.లీలా శ్రీనివాసరావు తండ్రి నెల్లూరు వెంకటేశ్వరరావు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా పలు పదవులు నిర్వహించారు. అలాగే మాజీ మంత్రివర్యులు దివంగత చనమోలు వెంకట్రావుకి నమ్మిన బంటుగా,ముఖ్య సలహాదారుడుగా పనిచేశారు. అలాగే నేడు లీలా శ్రీనివాసరావు కూడా తెలుగుదేశం పార్టీ పెరుగుదల కోసం కృషి చేస్తూ శాసన సభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు నమ్మిన నాయకుడిగా ఉన్నారని చెప్పవచ్చు. ఏది...ఏమైనా ఈసారి ఎంపీపీ పదవి కోసం ఓసి వర్గానికి అవకాశం రావడంతో లీలా శ్రీనివాసరావు కు ఎంపీపీగా పోటీ చేసేటందుకు అవకాశం కల్పించాలని మండలంలో అత్యధిక మంది టీడీపీ కార్యకర్తలు ముక్తకంఠంతో పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు.

# మైలవరం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ చేస్తున్న కృషి అభినందనీయం...!!

టిడిపి మండల పార్టీ అధ్యక్ష & కార్యదర్శుల కితాబు...!!






**జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని) బుధవారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ... మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు వ్యవధిలోనే మైలవరం నియోజకవర్గానికి ఎంతో సేవలు అందించారన్నారు.అలాగే మైలవరం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.నియోజవర్గ పరిధిలో ఇప్పటికే ప్రధాన రహదారులు పూర్తి చేయించడంతో పాటు రైతుల సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు.మహిళా సమస్యలపై,యువత సమస్యల పై ఆ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందటానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అలాగే మన రాష్ట్రానికి పెట్టుబడులు ద్వారా పలు పరిశ్రమలు రావడానికి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం,విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి యువ నేత నారా లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడుతో, జనసేన నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలాగే బిజెపి నేతలు కలిసి రావడం అభినందనీయమన్నారు.

# ఆళ్లగడ్డ స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన నంద్యాల ఆర్డీవో



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 18 (జి.మదుసుధన్ రెడ్డి రిపోర్టర్ ) :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాలకవర్గం గడువు ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయ అభివృద్ధి శానిటేషన్ వైపు దృష్టి సారిస్తామని స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ కమిషనర్ కిషోర్, తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

# ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోండి....

-ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ.



**రుద్రవరం మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 19వ తేదీ గురువారం ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూయావత్ భగవత భక్తులందరికీ తెలియజేయడమేమనగా ముందుగా అందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ ఉగాది పండుగ నుంచిభక్తులందరూ ప్రజలందరూ దేశమంత కూడా పాడి పంటలు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ19/3/2026 గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోపంచాంగ శ్రవణ కార్యక్రమము కలదు కావున యావత్ భక్తులందరూ కూడా పంచాంగ శ్రవణంలో పాల్గొని శ్రీ వాసా పుర వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని తెలియజేస్తూ పంచాంగ పంచాంగ శ్రవణం కువచ్చినటువంటి భక్తులకు అల్పాహార ప్రసాదము ఏర్పాటు చేయడమైనది.

# ఎంపీపీగా పోటీ చేసే అవకాశం ఈసారైనా ధనేకుల సాంబశివరావు [బుల్లి]బాబు కి దక్కేనా..

టిడిపి కార్యకర్తల అభిప్రాయం....!!



**జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని చిన్న నందిగామ గ్రామానికి చెందిన ధనేకుల సాంబశివరావు (బుల్లి)బాబు 1982 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ....నీతి, నిజాయితీతో తెలుగుదేశం పార్టీ పెరుగుదల కోసం ఎంతో కృషి చేశారని,జి.కొండూరు మండలం లో పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు.ధనేకుల సాంబశివరావు ఏనాడు పదవుల కోసం ఆశించలేదని,గతంలో జి. కొండూరు మండల ఎంపీపీగా పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ,పార్టీ అధిష్టానం పిలుపు ఉన్నప్పటికీ ఆ పదవిని మరొకరికి పోటీ చేసేటందుకు అవకాశం ఇచ్చిన నాయకుడిగా ధనేకుల సాంబశివరావు కు దక్కుతుందని చెప్పవచ్చు. సాంబశివరావు చిన్న నందిగామ గ్రామానికి 1995 సంవత్సరం నుంచి 2000 సంవత్సరం వరకు గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశారు. అలాగే విశాఖపట్నం నేవీలో 9 సంవత్సరాలు టి ఎన్ యు సి సెక్రటరీగా పనిచేశారని అలాగే మైలవరం మార్కెట్ యార్డ్ బాధ్యతలు నిర్వహించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఈసారి జి.కొండూరు మండల ఎంపీపీగా పోటీ చేసేటందుకు ఓసికి అవకాశం రావడంతో ఈసారైనా జి. కొండూరు ఎంపీపీగా పోటీ చేసేటందుకు ధనేకుల సాంబశివరావు కి తెలుగుదేశం పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు కోరుతున్నారు. ఏది...ఏమైనా ధనేకుల సాంబశివరావు కి ఎంపీపీగా పోటీ చేసే అవకాశం రావాలని ఆశిద్దాం...!!!

# ప్రముఖ పారిశ్రామికవేత్త "కోగంటి సత్యం" చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయం..!!

మంచి మనసున్న వ్యక్తి ...ప్రజలకు సేవ చేయాలానే దృక్పథం..!!!

దేవాలయ నిర్మాణాలకు,మరమ్మత్తుల ఖర్చులకు లక్షలాది రూపాయల విరాళాలు...!!

పలువురు నియోజవర్గ ప్రజల కితాబు...!!





**జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు రాజకీయాలు చేయాలంటే రాజకీయ పదవులు అక్కరలేదని,మంచి మనసు సేవా గుణం కలిగి ఉంటే కోగంటి సత్యం లాగా ప్రజలు కొనియాడతారని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోగంటి సత్యం స్వసక్తితో పలు వ్యాపారాలు ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగి, ఈ సమాజానికి పేద వర్గాలకు ఏదో సేవ చేయాలని తలంపుతో పలు సేవ కార్యక్రమాలు చేస్తూ,ముందుకు అడుగులు వేస్తుండటం అభినందనీయమన్నారు.కోగంటి సత్యం కు మంచి సేవ గుణం కలిగి ఉండటమే కాకుండా, అన్ని మతాలను,అన్ని కులాలను సమానంగా గౌరవిస్తూ... అనేక దేవాలయాలను సందర్శిస్తూ దేవాలయ నిర్మాణాలకు మరమ్మత్తులకు ఖర్చులకు లక్షలాది రూపాయలు విరాళంగా అందిస్తూ, అన్ని మతాల వారి మనసుల్లో కోగంటి సత్యం నిలిచారని చెప్పవచ్చు.అలాగే అన్ని కులాల వారిని గౌరవిస్తూ కులాల మతాలకు అతీతంగా పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం కోగంటి సత్యం కే సాధ్యపడిందని చెప్పవచ్చు.సంపాదించిన సంపాదనలో 20 శాతం పేద వర్గాలకు పలు సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తుండటం శుభ పరిణామం అన్నారు. పేద వర్గాలకు,కార్మికులకు,శ్రామికులకు అండగా నిలుస్తున్న కోగంటి సత్యం నిండు నూరేళ్లు సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో...ఉండాలని నియోజవర్గంలోని కోగంటి సత్యం అభిమానులు కోరుతున్నారు.

# శ్రీ పరాభవ నామ నూతన తెలుగు సంవత్సరం శుభాకాంక్షలు

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 18 (జి. మదుసుదన్ రెడ్డి ) :** ఉగాది పండగ సందర్భాన్ని పురస్కరించని ముందస్తు ఉగాది పండగ వేడుకలను అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో కరస్పాండెంట్ ప్రసాద్ రెడ్డి ప్రిన్సిపాల్ దస్తగిరి భాషా ప్రిన్సిపాల్ బాలస్వామి రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి ఉగాది పచ్చడి బెల్లం పానకం విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అందరికీ ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ ఉగాది పండగతో నూతన సంవత్సరము ప్రారంభమవుతుందని ఉగాది అనేది చైత్రమాసం లో మొదటి తిథి రోజున ప్రారంభమవుతుంది తెలుగుజాతికి ఉగాది పండగ విశిష్టమైనది ఉగాది పచ్చడి పంచాంగ శ్రవణం నూతన దుస్తులు ధరించడం బంధువులు మిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా చేసుకునే పండగ ఉగాది పండగ






# స్టాంప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల సుబ్రహ్మణ్యం ఎన్నిక హర్షణీయం

శిరివెళ్ల సబ్ రిజిస్ట్రార్‌కు హృదయపూర్వక అభినందనల

నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప




**శిరివెళ్ళ మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగాశిరివెళ్ల సబ్ రిజిస్ట్రార్ గండూరి బాల సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బాల సుబ్రహ్మణ్యం తన హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... బాల సుబ్రహ్మణ్యం తన విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తారని , ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుందని , ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.వారి పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.అదే విధంగా , ఈ ఎన్నికల్లో ఫోర్త్ జోన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ ఎం. ఆది నారాయణ , ట్రెజరర్ గా ఎన్నికైన ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ ఫైరోజ్ కూడా యామ గురప్ప ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు.

# లక్ష్మీపురంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలి

తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు



**ఎటపాక, మార్చి 18 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ పశువుల నియంత్రణ పథకం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29 వరకు మండల వ్యాప్తంగా టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పశువుల యజమానులు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పంచాయతీ పరిధిలోని 'స్వర్ణ గ్రామం' వార్డు కార్యాలయానికి చెందిన వెటర్నరీ అధికారులను సంప్రదించి పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో పశువులు ప్రమాదకర వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణతో పాటు వెటర్నరీ అధికారులు దుర్గాప్రసాద్ (లక్ష్మీపురం), వెంకన్న బాబు (గన్నవరం), రాజు (టి.పి.వీడు), నరేష్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను అందుకోవాలి

పాలకొల్లు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వీడ్కోలు సభలో సి.ఐ. కె. రజనికుమార్.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 18.** విద్యార్థులు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని పాలకొల్లు సి ఐ కె రజనీ కుమార్ అన్నారు.పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వైభవంగా నిర్వహించబడిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకల సందర్భంగా జరిగిన సభలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు స్వామి వివేకానంద మరియు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వంటి మహనీయుల ఉన్నత భావాలను, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచ్చాయ్ వంటి గొప్ప వ్యక్తులు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు.ముఖ్యంగా విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మరియు పట్టుదల ఉంటే సామాన్యులు కూడా అసాధారణ విజయాలు సాధించవచ్చని ఆయన దిశానిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి . రాజరాజేశ్వరి మాట్లాడుతూ తృతీయ సంవత్సరం విద్యార్థులు కళాశాలలో పొందిన జ్ఞానం, విలువలు మరియు అనుభవాలను జీవితంలో సద్వినియోగం చేసుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేస్తే విజయాన్ని ఖచ్చితంగా సాధించగలరని పేర్కొన్నారు. కళాశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ మరవకుండా, సమాజానికి సేవ చేయాలనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ కళాశాల జీవితం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని,స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ డా సిహెచ్ ఉషారాణి,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకట స్వామి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. ఎం రామకృష్ణ,డా వివి విజయలక్ష్మి, అధ్యాపకులు జీడి శ్రీనివాసరావు,పి శ్రీనివాసరావు,వంశి సుబ్బరాయన్,రమేష్ కుమార్ ,రోహిత్ కుమార్ ,రవికుమార్ ,ఆశాజ్యోతి ,దుర్గేశ్వరి ,స్వర్ణలత ,శిరీషా ,రామలక్ష్మి, జె కె సి మెంటార్ శిరీష, సూపరెండెంట్ కనకమహాలక్ష్మి , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం



**బాపట్ల మార్చి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, పిలుపునిచ్చారు. బుధవారం బాపట్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఈ పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. జిల్లాలో సదరం ధ్రువీకరణ పత్రాలు పొందిన 22,518 మంది ఈ సదుపాయాన్ని పొందవచ్చన్నారు.ఇప్పటి వరకు బస్సుల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉండగా, ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు. దివ్యాంగులతో పాటు వచ్చే ఎస్కార్ట్‌కు టికెట్ చార్జీలో 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. నాన్‌స్టాప్, ఇంటర్ స్టేట్, సప్తగిరి, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో కూడా రాయితీలు అమల్లో ఉంటాయని వెల్లడించారు.పథకం ప్రయోజనాలు పొందేందుకు సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని, లేని వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో సర్టిఫికెట్ నకలు వెంట ఉంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీ బస్సు పాస్‌లు గడువు ముగిసే వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. అదే విధంగా మన మిత్ర వాట్సాప్ సేవ ద్వారా బస్ పాస్ పొందే అవకాశం కల్పించామని చెప్పారు. దివ్యాంగులకు బస్సుల్లో ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేయాలని, బస్ స్టేషన్లలో శుభ్రత, సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.చీరాల--తెనాలి నేరుగా బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బాపట్ల నుంచి బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు కొత్త సర్వీసులు ప్రారంభించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.పథకం ప్రారంభోత్సవంలో భాగంగా దివ్యాంగునితో పచ్చజెండా ఊపించి బస్సును ప్రారంభించారు. బాపట్ల నుంచి జిల్లెలమూడి వరకు సాగిన ప్రయాణంలో కలెక్టర్ జీరో టికెట్ అందజేసి దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సిహెచ్ విమల, ఎంపీడీవో బాబురావు, అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణా బట్టబయలు

-లక్కవరం జంక్షన్‌లో వాహన తనిఖీలు 89 గోవులతో టాటా కంటైనర్ పట్టివేత ముగ్గురు యజమానులు పరారీ.

-ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో లక్కవరం జంక్షన్‌లో తనిఖీలు.





**మోతిగూడెం ప్రజాపవర్ మార్చి 17 :**మండలంలోని లక్కవరం జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 89 గోవులను స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. స్థానికంగా పెరుగుతున్న అక్రమ పశువుల రవాణాపై వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తమై లక్కవరం జంక్షన్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న టాటా కంటైనర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో గోవులను గుదిగుచ్చి అమానుషంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 89 గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ రవాణాకు సంబంధించి ప్రధాన యజమాని పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పట్టుబడిన గోవుల పరిస్థితి దయనీయంగా ఉండటంతో వాటిని తక్షణమే రక్షించి గోకవరం గోశాలకు తరలించారు. అనంతరం వాటిని సొసైటీ ఫర్ కౌ అండ్ అనిమల్స్ ప్రొటెక్షన్‌కు అప్పగించి సంరక్షణ చర్యలు చేపట్టారు. గోవులకు అవసరమైన వైద్య చికిత్సలు కూడా అందిస్తున్నట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ తెలిపారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రాంతంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మంచినీటి ఎద్దడి రానీయొద్దు

: సర్పంచ్ నాగమణి

పెద్దార్కూరు పంచాయతీలో ముమ్మరంగా బోర్ల మరమ్మత్తులు



**కూనవరం, మార్చి 18 (ప్రజా జ్యోతి):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని పెద్దార్కూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ నాగమణి తెలిపారు. బుధవారం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పాడైన బోరు బావులకు ఆమె స్వయంగా మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో బోర్లను పరిశీలించి, పాడైన ప్లేట్లను మార్చడంతో పాటు, చిన్నపాటి మరమ్మత్తులు ఉన్న వాటిని వెంటనే పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం సురక్షిత మంచినీరు అందించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా బోర్లకు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ మడకం బొజ్జి, పాయం సత్యనారాయణ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోండి!....

శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!....

ఆలయప్రధానార్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు!....





**వి.ఆర్.పురం,మార్చి18(ప్రజాజ్యోతి) :** నూతన సంవత్సరం2026 ఈనెల19వతేదీ గురువారం ఉగాది పర్వదినాన్ని సుఖసంతోషాలతో జరుపుకోవాలని,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఆలయ ప్రధానార్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు, తెలిపారు.బుధవారం,ప్రజాజ్యోతి ప్రతినిధితో, వారు మాట్లాడుతూ,యావత్ భగవత భక్తులందరికీతెలియజేయడమేమనగా! ముందుగా అందరికీ శ్రీపరాభవనామసంవత్సరఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈఉగాది, పండుగనుంచిభక్తులందరూ ప్రజలందరూ దేశమంతకూడా పాడిపంటలు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనికోరుకుంటూ19/3/2026 గురువారం ఉదయం శ్రీరామగిరి దేవస్థానంలోపంచాంగ శ్రవణకార్యక్రమము నిర్వహిస్తున్నామని వివరించారు.యావత్ భక్తులందరూ పంచాంగశ్రవణంలో పాల్గొని,శ్రీసీతారాములఆశీస్సులు పొందాలని కోరారు. పంచాంగ పంచాంగ శ్రవణంకు వచ్చు భక్తులు సకాలంలో వచ్చి పంచాంగ శ్రవణం వినాలని విజ్ఞప్తి చేశారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 18 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతు పరాభవ నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ లోని 60 సంవత్సరాల చక్రంలో 40వ సంవత్సరం. పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని, సమయంలో అహంకారాన్ని వదిలి ఆత్మోన్నతికి ప్రయత్నించాలని, ఈ సంవత్సరానికి రాజుగా గురువు, సైన్యాధిపతిగా కేతువు ఉంటారని, పరాభవ అంటే భయపడాల్సిన అవసరం లేదని ఇది మనల్ని మనం సరిదిద్దుకొనే కాలమని పండితులు స్పష్టం చేస్తున్నారని దారపనేని పేర్కొన్నారు.

# నవోదయలో ఆక్స్ ఫర్డ్ ప్రభంజనం



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (మార్చ్ 18) :** ఉత్తరకంచి ఆక్స్ ఫర్డ్ స్కూల్ నుండి నేడు విడుదలైన నవోదయ ఫలితాల్లో 26 సీట్లు సాధించి జిల్లాలో ప్రభంజనం సృష్టించింది. గత కొన్ని సంవత్సరాల నుండి నవోదయ ఫలితాల్లో జిల్లా నుండి అత్యధిక సీట్లు సాధించి విజయకేతనం ఎగరవేస్తున్న ఆక్స్ ఫర్డ్ పబ్లిక్ స్కూల్పోదురు పాక గ్రామనీకి చెందిన కస్తూరి పూజిత్ 23వ ర్యాంక్ నవోదయ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా 26 సీట్లు సాధించుటకు చక్కటి శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలియజేశారు.

# Slv Em School నుండి నవోదయ కు ఎంపిక విద్యార్థులు







**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (మార్చ్ 18) :** 2026-27 విద్యా సంవత్సరం లో 6వ, తరగతి లో జాయిన్ అవ్వడాని కి జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ర్యాంక్ సాధించి సీటు పొందటం జరిగింది.... వీరు ముగ్గురు కూడా వచ్చే విద్యా సంవత్సరం లో పెద్దాపురం లో ఉన్న నవోదయ స్కూల్లో జాయిన్ అవుతారని కరెస్పాండెంట్ మేడం శ్రీ కొల్లా సత్య సరస్వతి తెలిపినారు...ఈ సందర్భంగా వారికి ంశ్రీజ యాజమాన్యం తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేసినారు!

# అఖిల్ స్కూల్ నుండి నవోదయకు ఎంపికైన



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (మార్చ్ 18) :** చెవల ప్రమోద్ను, మిస్ట్రీ వి.ఎస్.ఎల్ కావ్య శ్రీ ను వారి తల్లిదండ్రులను అభినందిస్తున్న అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మరియు అధ్యాపక బృందంలి

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన - జిల్లా ఎస్పీ

ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచన



**బాపట్ల మార్చి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని బాపట్ల జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగకు విశేష ప్రాధాన్యత ఉందని, ప్రతి ఇంటిలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజా రక్షణ కోసం పండుగ రోజుల్లో కూడా విధుల్లో నిమగ్నమయ్యే పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఉగాది పచ్చడిలోని షడ్రుచుల్లా జీవితంలో వచ్చే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటేనే విజయాలు సాధ్యమవుతాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.సమాజానికి సమాచారం అందిస్తూ పోలీస్ శాఖకు వారధిగా నిలుస్తున్న మీడియా మిత్రులను అభినందిస్తూ, వారికి మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. పండుగను ఆనందోత్సాహాల మధ్య, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు చారిత్రాత్మక నిర్ణయం

థాంక్యూ సీఎం చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన దివ్యాంగులు



**గుంతకల్లు మార్చి 18 (ప్రజా జ్యోతి):** సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి అధ్యక్షురాలు పద్మ అన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ గుంతకల్లు మండలం టిడిపి ఇంచార్జ్ నారాయణస్వామి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శివన్న, దివ్యాంగుల హక్కుల పోరాటసాధన సమితి అధ్యక్షురాలు పద్మ తదితరులు దివ్యాంగ శక్తి బస్సును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడు తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగు లకు 6000 పెన్షన్ పెంచడం తో పాటు ఆయన దివ్యంగులకు ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తూనే ఉచితబస్సు పథకం ప్రవేశపెట్టడం దివ్యాంగుల పాలిట ఒక వరం అని వక్తలు పేర్కొన్నారు.అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు దివ్యాం గుల హక్కుల పోరాటసాధన సమితి అధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటాని కి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాటసాధన సమితి అధ్యక్షురాలు పద్మ, సభ్యులు గౌరీ, శోభ, వేణు, రోజా, నరసమ్మ, సరస్వతి, ఖాజా వలి, మిమిక్రీ లింగమూర్తి, టిడిపి నాయకులు గుజిరి ఖాజా, పాల మల్లికార్జు న, జింకల జగన్నాథ్, పులి కొండ, నందీశ్వర్, ఆటో ఖాజా, ఓ.చంద్రయ్య, మల్లేష్,ఫజ్లు, రవికుమార్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గూడూరు ఆర్డీవో సత్యనారాయణ వెల్లడించారు

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి ప్రారంభించిందని, దివ్యాంగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని గూడూరు ఆర్డీవో సత్యనారాయణ వెల్లడించారు .



**మార్చి 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో, దివ్యాంగుల ఉచిత బస్సు ప్రయాణ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా గూడూరు ఆర్డీవో సత్యనారాయణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఆర్డీవో, టిడిపి నాయకులకు ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బస్సును ఆర్టీవో, నాయకులు ప్రారంభించారు.ఆర్డీవో సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, 40 శాతం కు పైగా పర్సంటేజ్ ఉన్న వారందరూ అర్హులని దివ్యాంగులు ఎక్కడికైనా వెళ్లాలంటే ఖర్చుకు భయపడకుండా ఉచిత బస్సు ప్రయాణంలో వెళ్లవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం చెంచులక్ష్మి నాయకులు రహీం, వెంకటేశ్వరరాజు, పెంచలయ్య, లీలావతి ,మట్టం శ్రావణి ,భారతి ,తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గారు పోలవరం నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:**

**సుఖసంతోషాలు:** ఈ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు నింపి, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ఆరోగ్యం ८ ఐక్యత:** నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో ఐక్యత మరియు సౌహార్దత మరింత పెరగాలని ఆమె కోరారు.

**యువతకు సందేశం:** ఉగాది కొత్త ఆశలకు, విజయాలకు శుభారంభమని పేర్కొన్న జగదీశ్వరి గారు, యువత గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అభివృద్ధి: రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో విజయాలను చేకూర్చాలని ఆమె మనసారా ఆకాంక్షించారు.మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ మేలు జరగాలని జగదీశ్వరి గారు ఈ సందర్భంగా ప్రార్థించారు.

# దేశం లోని ప్రధాన సమస్యలపై, సంయుక్తంగా, ఢిల్లీ మైదానంలో కదం తొక్కిన, అంబేడ్కరిస్ట్ లు మరియు కమ్యూనిస్టులు

(ఇది కేవలం ఊహాజనిత కార్యక్రమం - ఇది నిజం కావాలని మా ఆకాంక్ష!)

**మార్చి 17: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :**
అమెరికా యుద్ధోన్మాదం నశించాలి!
మనువాదం నశించాలి!
మతోన్మాదం నశించాలి!
మహిళలపై అత్యాచారాలను నిరోధించాలి!
మహిళలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు జరపాలి!
అధిక ధరలను తగ్గించాలి!
ఆదివాసీ హక్కులను కాలరాచే అన్ని చట్టాలను రద్దు చేయాలి!
రైతుల పంటలకు లాభదాయకమైన గిట్టుబాటు ధర ప్రభుత్వమే ఇవ్వాలి - ప్రకృతి విపత్తులలో నష్టపోయిన రైతులకు, ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం చెల్లించాలి!
ఏ చేతివృత్తుల కు పూర్తి రక్షణ కల్పించాలి - వాటి అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలి!
విద్య, వైద్యం ప్రైవేట్ సంస్థలకు రద్దుచేసి - వాటిని ప్రభుత్వమే నిర్వహించాలి!
విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో 20 శాతం కేటాయించాలి.
మన యువ మేధావుల జ్ఞానం, దేశ ఎల్లలు దాటి పోకుండా కాపాడు కోవాలి - వారి మేధస్సు దేశ ప్రజలకు ఉపయోగ పడే విధంగా సరైన చర్యలు తీసుకోవాలి!
ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించటం ఆపివేయాలి!
ప్రైవేటీకరించిన ప్రభుత్వ సంస్థలను వెంటనే వెనక్కి తీసుకోవాలి!
ప్రభుత్వ రంగ సంస్థలకు, ప్రభుత్వమే నష్టాలను సృష్టించటం - నష్టాల పేరుతో వాటిని ప్రైవేట్ సంస్థలకు అమ్మి వేయటం చేయకూడదు.




ఏదైనా ఒక ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటు సంస్థకు అమ్మదలుచుకున్నప్పుడు, కనీసం ఒక సంవత్సరం ముందుగా ఆ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు, కార్మికులకు తెలియజేయాలి - దానితోపాటు ఉద్యోగులు కార్మికులు మూడింట రెండు వంతుల ఆమోదం తప్పనిసరిగా ఉండాలి - అలా ఆమోదం లేని ఏ సంస్థను ప్రభుత్వం నిరంకుశంగా ప్రవేట్ కంపెనీలకు అమ్మ కూడదు - వాటిని మూసి వేయకూడదు
ఎన్నికల కమిషన్ ను నియమించే పద్ధతిలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, వీరితో పాటు తప్పనిసరిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలి!
ఏ రాజ్యాంగానికి విఘాతం కలిగించే అన్ని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి!
2014 తరువాత ఆదానీ, అంబానీ ఆస్తుల పెరుగుదలలో ఉన్న పారదర్శకతపై, సుప్రీంకోర్టు న్యాయమూర్తులచే సమగ్ర విచారణ జరిపించాలి!
సిబిఐ ఈసి వంటి అత్యున్నత ప్రభుత్వ సంస్థలను స్వేచ్ఛగా, స్వతంత్రంగా పనిచేయనియ్యాలి! - వాటిలో ప్రభుత్వ జోక్యం ఎంత మాత్రం ఉండకూడదు!
సర్ పేరుతో ఇసి చేస్తున్న అప్రజాస్వామిక చర్యలను వెంటనే ఆపివేయాలి!
ఏ పార్టీ అయినా తమ ఎన్నికల వాగ్దానాలను, అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలకు, తప్పనిసరిగా అమలు చేయాలి - అట్లా అమలు చేయని ప్రభుత్వాన్ని న్యాయస్థానాలు బర్తరఫ్ చేయాలి! - అటువంటి పార్టీని రద్దు చేసే లాగా, మరియు ఆ పార్టీ కేంద్ర కార్యవర్గం 10 సంవత్సరముల వరకు ఎన్నికలలో పాల్గొనే అర్హత లేని విధంగా చట్టం చేయాలి!
పర్యావరణాన్ని సంరక్షించాలి - జీవ వైవిధ్యాన్ని కాపాడాలి!
ప్రజల ఆహారపు అలవాట్లను గౌరవించాలి - ఆహారపు అలవాట్లపై మతపరమైన ఆంక్షలు బలవంతంగా రుద్దటాన్ని నిషేధించాలి!
దేశంలోని అన్ని స్కూళ్లలో, విద్యార్థులు ప్రతిరోజు తమ ప్రేయర్ లో, భారత రాజ్యాంగ పీఠిక చదివే విధంగా చట్టం చేయాలి.
ఐదవ తరగతి నుండి అన్ని పై తరగతులలో, భారత రాజ్యాంగ స్ఫూర్తిని తెలిపే విధంగా పాఠ్యపుస్తకాలలో ఒక పాఠం తప్పనిసరిగా ఉండాలి.
సినిమా మరియు టివి సీరియల్స్ లో హింస, అంధ విశ్వాసాలు, అమానవీయత లేకుండా చర్యలు తీసుకోవాలి!
దేశ ప్రగతికి కీలకమైన యువత కులోన్మాదాల వైపు, మత విద్వేషాల వైపు, అంధ విశ్వాసాల వైపు పోకుండా సరైన చర్యలు తీసుకోవాలి!
మహాత్మా గాంధీని దేశ ద్రోహిగా ప్రచారం చేస్తున్న వారిపై, దేశద్రోహం కేసులు పెట్టి శిక్షించాలి!
కుల గణనను అనుసరించి, జనాభా దామాషా ప్రకారం, సమస్త రంగాలలో సామాజిక న్యాయం సమగ్రంగా అమలు చేయాలి!

# దివ్యాంగులతో బస్సులో ఎమ్మెల్యే

**బాపట్ల మార్చి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వారికి ఆత్మగౌరవం కల్పించడమే లక్ష్యంగా దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన దివ్యాంగ శక్తి పథకాన్ని బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ముందుగా బస్టాండ్ పరిసరాల్లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దివ్యాంగుల కోసం కేటాయించిన ఆర్టీసీ బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు.పథకం ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే స్వయంగా దివ్యాంగులతో కలిసి బాపట్ల నుంచి పిట్టలవానిపాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా వారి పక్కన కూర్చుని సమస్యలు అడిగి తెలుసుకోవడం, ఆప్యాయంగా ముచ్చటించడం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మంగళగిరి నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించి పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వారి స్ఫూర్తితోనే బాపట్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. దివ్యాంగుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు. పథకం ప్రయోజనాలు ప్రతి దివ్యాంగుడికి చేరేలా చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తమతో కలిసి ప్రయాణించడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల ఆర్టీసీ డిఎం సింహాద్రి



రాంబాబు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు బాలనారాయణ, ఆర్టీసీ రూట్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "దివ్యాంగ శక్తి పథకం" వారికి మరింత వెన్నుదన్నుగా నిలుస్తుంది

-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల .

**మార్చి 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** బుధవారం నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నగర మేయర్ సుజాత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తో కలిసి దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, దివ్యాంగులతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో "దివ్యాంగ శక్తి పథకం" ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో కేవలం అంధత్వం, చెవిటి, మూగ, మానసిక వికలాంగులకు మాత్రమే సిటీ బస్సులో ఉచిత ప్రయాణానికి అవకాశం ఉండేదని, నేడు 21 రకాల కేటగిరీలకు చెందిన దివ్యాంగులకు పల్లె వెలుగు, అల్ట్రా డీలక్స్, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రీమియం ఏసీ బస్సుల్లో 50% రాయితీ, ఎస్మార్ట్ కు 50% రాయితీ అందించనున్నట్లు చెప్పారు. 74 శాతం బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా దివ్యాంగ శక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామమని వివరించారు. దీని వల్ల వారి రోజువారీ జీవనం సులభతరం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగం, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్టీసీ ద్వారా ఈ సేవలను సమర్థవంతంగా అమలు చేయడం అభినందనీయం అని అన్నారు. డిజిటల్ బస్ పాస్, ఞ= కోడ్ వంటి ఆధునిక సాంకేతిక సౌకర్యాలు ప్రవేశపెట్టడం వల్ల పారదర్శకత పెరగడంతో పాటు సేవలు వేగవంతంగా అందుతాయని వివరించారు. ప్రతి దివ్యాంగుడు ఈ పథకం ప్రయోజనాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఇప్పటికే ప్రభుత్వం వికలాంగులకు 6వేలు నుంచి 15వేల రూపాయల వరకు పింఛన్లు మంజూరు చేస్తూ వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పించినట్లు చెప్పారు. డ్రైవర్లు, కండక్టర్లు కూడా వికలాంగులను గౌరవిస్తూ కుటుంబ సభ్యుల వలె చూసుకోవాలని సూచించారు. బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పూర్తిగా సహకరించాలని, జాగ్రత్తగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు సామాజిక భద్రత, గౌరవప్రద జీవనానికి తోడ్పడే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులు కూడా సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులని, వారికి స్వయం ఆధారిత జీవన విధానం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.నగర మేయర్ సుజాత మాట్లాడుతూ దివ్యంగా శక్తి పథకాన్ని దివ్యాంగులందరూ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ శక్తి పథకం దివ్యాంగులకు ఒక వరం లాంటిదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉంటుందని భరోసా ఈ పథకం ద్వారా మరొకసారి నిరూపించబడినట్లు ఆయన చెప్పారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే వారికి 6000 నుంచి 15 వేల వరకు పింఛన్లు కూడా అందిస్తున్నట్లు వివరించారు. ఈ మంచి పథకాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం షేక్ షమీం, సిటిఎం రమేష్, ఆర్టీసీ అధికారులు, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



# వైయస్సార్సీపీ నాయకురాలు జగదాంబ చొరవతో తీరనున్న దాహార్తి

-- నిధుల విడుదలపై గ్రామస్తుల హర్షం.
సర్పంచ్ చిర్రి జగదాంబ ప్రత్యేక చొరవ..
యుద్ధప్రాతిపదికన సాగుతున్న జల్ జీవన్ మిషన్ పనులు
రూ. 82.90 లక్షలతో మంచినీటి ప్రాజెక్టు పనులు ముమ్మరం
ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
రామన్నపాలెంలో 50.90 లక్షలు, సిర్రివారిగూడెంలో 32 లక్షలు తో మోటర్లు, వాటర్ ట్యాంక్ లా నిర్మాణం
ప్రజల కష్టాలను గుర్తించి నిధుల మంజూరు చేయించడంలో సర్పంచ్ కృషి
సర్పంచ్ చొరవపై జీలుగుమిల్లి గ్రామపంచాయతీ ప్రజలలో సర్వత్రా హర్షాతిరేకాలు





**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఏళ్ల తరబడి నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. వైయస్సార్సీపీ నాయకురాలు, స్థానిక సర్పంచ్ చిర్రి జగదాంబ ప్రత్యేక చొరవతో, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్' పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి.

**అభివృద్ధి పనుల వివరాలు:** మొత్తం రూ. 82.90 లక్షల భారీ అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని ద్వారా గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను **మెరుగుపరుస్తున్నారు:**

**రామన్నపాలెం:** సుమారు రూ. 50.90 లక్షలతో మంచినీటి ట్యాంకు, మోటర్లు మరియు పైపులైన్ పనులు.

**సిర్రివారిగూడెం:** రూ. 32 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు.

**ప్రజల కష్టాలను గుర్తించి నిధుల మంజూరు :** గత కొన్నేళ్లుగా వేసవి వస్తే జీలుగుమిల్లి ప్రజలు, ముఖ్యంగా రామన్నపాలెం మరియు సిర్రివారిగూడెం నివాసితులు మంచినీటి కోసం కిలోమీటర్ల మేర నడవాల్సి వచ్చేది. ఈ దుస్థితిని గమనించిన సర్పంచ్ జగదాంబ, ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి గ్రామీణ మంచినీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ద్వారా నిధులను మంజూరు చేయించారు. ప్రస్తుతం ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చే ప్రక్రియ వేగంగా జరుగుతోంది."మా కష్టాలను గుర్తించి ఇంటి ముంగిటకే రక్షిత తాగునీరు తెస్తున్న సర్పంచ్ జగదాంబ గారికి, వైయస్సార్సీపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు."
– స్థానిక మహిళలు

**నాణ్యతతో కూడిన నిర్మాణం :** ఈ ప్రాజెక్టును =ఔెూడూ సబ్ డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకుండా, అత్యాధునిక ప్రమాణాలతో పనులు జరుగుతున్నాయని సర్పంచ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ :** కేవలం మంచినీటి సమస్యే కాకుండా, సి.సి. రోడ్లు, గ్రావెల్ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. సర్పంచ్ చూపుతున్న ఈ నిబద్ధతపై స్థానిక మేధావులు మరియు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల అధికారులను ఆదేశించారు.

**మార్చి 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వడదెబ్బ నివారణకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా బస్‌స్టేషన్లు, జనసంచారం ఉన్న కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కేవలం చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిలో ప్రతిరోజూ నీరు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ఉపాధిహామీ కార్మికులకు నీడవసతి, మంచినీరు ఏర్పాటుచేయాలన్నారు. ఉదయం 10 గంటల వరకే పనిచేయించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ నీరు తాగేలా చూడాలన్నారు. పాఠశాలల్లో వాటర్‌బెల్ కార్యక్రమం నిర్వహించాలని డిఇవోకు సూచించారు. మండల కేంద్రాల్లోని పంచాయతీ, తహశీల్దారు, ఎంపిడివో కార్యాలయాల్లో ప్రజలకు నీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో కరెంటు కోతలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ కేంద్రాల్లో స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో చలివేంద్రాలు, మజ్జిగ, చల్లని పానీయాలు ప్రజలకు అందించేలా చూడాలన్నారు. అనంతరం వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి మహబూబ్‌బాషా, డిఆర్‌వో మహేశ్వర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ అధికారి భాస్కర్‌రావు, ఆర్డీవోలు అనూష, పావని, డిసిహెచ్ఎస్ పరిమళ, డ్వామా పిడి గంగాభవాని, వ్యవసాయాధికారి సత్యవాణి, అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెనుమదంలో చర్చికి 40 సిమెంట్ బస్తాలు ఇచ్చిన ధర్మారావు ఫౌండేషన్.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 18.:** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం గ్రామ ఎస్ఆర్ఆర్ పేట లోని క్రీస్తు సంఘ చర్చి నిర్మాణానికి ధర్మారావు ఫౌండేషన్ 40 సిమెంట్ బస్తాలను పౌండేషన్ సభ్యులు బుధవారం అందించారు. మంత్రి రామానాయుడు ను చర్చి నిర్వహకులు కలిసి సిమెంట్ బస్తాలను ఇమ్మని కోరటంతోమంత్రి నిమ్మల రామానాయుడు తమ ధర్మారావు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా సిమ్మెంట్ బస్తాలు అందించారు .ఇందుకు మంత్రి రామానాయుడుకు చర్చి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి రామానాయుడు తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. మన నియోజకవర్గానికి అటువంటి మంచి నాయకుడు ఉండడం ప్రజల అదృష్టమని తెలిపారు. నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు మాట్లాడుతూ పెనుమదంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మంత్రి రామానాయుడును గ్రామ ప్రజలు వెన్నంటి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కడలి ఆంజనేయులు, ఎం పి టి సి మానేపల్లి శ్రీధర్, కూటమి నాయకులు దిద్దే హరికృష్ణ, ఉందుర్తి రమేష్, ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకట అప్పారావు, బొక్క రమాకాంత్, మేడిశెట్టి కేశవ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ ముసుగులో భూ దందా

నా భూమిని లాక్కునేందుకు దౌర్జన్యం!
సుబ్బరాజేశ్వరరావు ఆవేదన
కోర్టు ఆర్డర్ ఉన్న లెక్క చేయని వైనం

**పోరుమామిళ్ల అర్బన్ మార్చి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి )** :కాశి నాయన మండలం ఇటుకుల పాడు గ్రామ పొలం సర్వేనెంబర్ 458 లో 18.40 సెంట్ల రిజిస్టర్ భూమిని యనమల రాములు అనే ఆమె వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేపించుకున్న భూమిని ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని గ్రామానికి చెందిన గంజికుంట సుబ్బ రాజేశ్వర రావు ఆరోపించారు.ఈ సర్వే నెంబర్ ఆర్ ఎస్ ఆర్ ప్రకారం ఆకుల రోసిగాడు, ఓబిగాడు అనే వారి పేర్ల మీద ఉంది. అయితే 1966లో విక్రయ అగ్రిమెంట్ కింద తమ అబ్బ గారు అయినా గంజి కుంట చెన్న కేశవులు కి అమ్మినారు. తదనంతరం ఆ భూమిని అదే గ్రామానికి చెందిన యనమల రాములు అనే ఆమెకు విక్రయ అగ్రిమెంట్ ద్వారా 1989లో అమ్మడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఆమె గవర్నమెంట్ కు శిస్తు కట్టుకుంటూ భూమిలో సాగు చేస్తూ ఉండేది. ఆమె పేరున అన్ని రికార్డులు ఉన్నాయి. అయితే 2018లో నరసాపురం సొసైటీ బ్యాంకులో మార్టిగేజ్ లోను కూడా తెచ్చుకుంది. తాను ఆర్మీ ఉద్యోగిగా రిటైర్డ్ అయిన తర్వాత తమకు వచ్చిన డబ్బుతో తమ అబ్బ గారు అమ్మిన ఈ భూమిని మళ్లీ మేము కొనాలని కోరగా ఆమె సొసైటీ బ్యాంకులో ఉన్న రుణాన్ని క్లియర్ చేసి తమకు 2019లో రిజిస్ట్రేషన్ చేపించడం జరిగింది అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు తమ ఆధీనంలో ఉంది. కొన్ని రోజులకు మైదుకూరు కు చెందిన ఆకుల ఓబులేసు అనే వ్యక్తి పేరున దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి సావిశెట్టి పల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు పోలయ్య, ఇటుకులపాడు గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి, రమణారెడ్డి,బాలయ్య, చిన్న కొండయ్య, పిచ్చయ్య, మల్లయ్య, పీరయ్య తదితర వ్యక్తు లు తమ భూమిని ఆక్రమించేందుకు దౌర్జన్యం చేస్తూ తమను మానసికంగా వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లోనే పోలీస్ స్టేషన్లో మరియు రెవెన్యూ కార్యాలయాలు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అనంతరం గౌరవ న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా తమకు ఉన్న అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి ఇన్టీమ్ ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఫర్దర్గా పూర్తి ఆర్డర్ వచ్చేంతవరకు ఈ ఆర్డర్ మాకు ఉందన్నారు. ఈనెల 8వ తేదీ సేద్యం చేస్తుండగా తనను చంపుతామని బెదిరించగా భయపడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం కూడా జరిగిందన్నారు. మేము సాగులో లేమని ఈ భూమి మాకు చెందినది కాదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. అన్ని డాక్యుమెంట్లు చూసే తమకు కోర్టు ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. తమ భూమిని ఆక్రమించేందుకు వీరంతా కుమ్మక్కై తమపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. వీరందరూ కలిసి మా మీద ప్రభుత్వ అధికారుల మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ పేపర్ స్టేట్మెంట్లు ఇస్తున్నారన్నారు. ఈ భూమి ఎవరికి చెందినది అనే అంశం అధికారులకు అందరికీ తెలుసు అన్నారు. వారి దగ్గర ఉన్న పాస్ బుక్కులను పరిశీలిస్తే వారు నకిలీ పత్రాలు ఏ విధంగా సృష్టించారో అర్థమవుతుందని వారు గుర్తు చేశారు. తమకు న్యాయస్థానం పోలీస్ వ్యవస్థ రక్షణ కల్పిస్తుందని నమ్మకం ఉంది అన్నారు. కావున జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



## చేతిపంపుకు మరమ్మత్తులు

మరమత్తు చేపట్టిన టిడిపి యువ నాయకుడు పెద్దహ్యాట మల్లి





**హోళగుంద,మార్చ్ 18,ప్రజా జ్యోతి న్యూస్** – హోళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో స్థానిక సుంకులమ్మ దేవి ఆలయం ప్రక్కన ఉన్న చేతిపంపు గత ఐదు నెలలుగా చెడిపోయి మరమ్మత్తుకు నోచుకోకుండా నిరుపయోగంగా ఉండేది. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు వేసవికాలంలో నీటి ఎద్దడితోపాటు ఈ నెల 24,25 తేదీలలో గ్రామంలో దేవర ఉత్స వాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ టిడిపి యువ నాయకుడు మల్లి చేతిపంపుకు మరమ్మ త్తులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గత 5 నెలలుగా చేతిపంపు మర మ్మతుకు నోచుకోక నిరుపయోగంగా ఉండ డంతో, త్వరలో గ్రామ దేవర ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఉత్సవాలకు వచ్చే వేలాదిమంది భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు చేతి పంపుకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హనుమంతప్ప,తరుణ్, తిరుపతి,మల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయం

'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి









**హోళగుంద/ఆలూరు, మార్చ్ 18, ప్రజా జ్యోతి న్యూస్** – రాష్ట్రంలోని దివ్యాంగుల అభ్యున్నతి మరియు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. బుధవారం ఆలూరులో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతకడానికి, వారికి ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవడానికి 'దివ్యాంగ శక్తి' పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సమాజంలో వెనుకబడిన వర్గాల పట్ల, ముఖ్యంగా దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఆమె గుర్తుచేశారు. దివ్యాంగులకు అందాల్సిన ఫలాలు నేరుగా వారికే అందేలా చూస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.పథకం ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వైకుంఠం జ్యోతి గారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ అంకితభావం -దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభం



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈరోజు ముమ్మిడివరం నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో "దివ్యాంగ శక్తి" పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు సౌకర్యవంతమైన జీవన విధానం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టితో ఈ అద్భుతమైన పథకాన్ని రూపకల్పన చేశారని తెలిపారు.దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు, వారికి అవసరమైన సదుపాయాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దివ్యాంగుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ పథకం ద్వారా వేలాది మంది దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, వివిధ రాయితీలు కల్పించడం ద్వారా వారి దైనందిన జీవి తంలో సౌలభ్యం కలుగు తుందని చెప్పారు.ఈ కార్యక్రమం లో కూటమి సీని యర్ నాయ కులు, పార్టీ కార్య కర్తలు, అభిమానులు, ప్రజలు మరియు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



**హోళగుంద, మార్చ్ 18,ప్రజా జ్యోతి న్యూస్:**– మండల పరిధిలో దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం విశేష పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ నిర్వహించారు.అదేవిధంగా మండల కేంద్రంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులుం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.సాయిబన్న దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతేహలు నిర్వహించారు.సమ్మతగేరి గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి మరెమ్మ దేవి ఆలయం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలా డాయి.భక్తులకు ఆయా దేవాలయాల్లో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రైల్లో దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడిన నిందితులను అరెస్టు చేసిన గుంతకల్లు జి ఆర్ పి పోలీసులు



**గుంతకల్లు మార్చ్ 18 (ప్రజా జ్యోతి):** రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ, రైళ్లలో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతు న్న అంతర్రాష్ట్ర ముగ్గురు దొంగలను బుధవారం గుంతకల్లు రైల్వే పోలీసులు రైల్వే స్టేషన్లో అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 55,27,000 విలువగల బంగారం,24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే డిఎస్పి శ్రీనివాసాచారి, జి ఆర్ పి. సి ఐ అజయ్ కుమార్ తెలిపారు. మీరు జల్సాలకు అలవాటు పడి పలుచోట్ల రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ, రైళ్లలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. మాకు రాబడిన సమాచారం మేరకు నిఘా ఉంచి వీరిని పట్టుకోవడం జరిగిందని రైల్వే డిఎస్పి శ్రీనివాసాచారి, జి ఆర్ పి సి ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే జిఆర్పి పోలీసులు, ఆర్పిఎఫ్ పోలీసు పాల్గొన్నారు.

## రెండవ రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ ఓంకార్ యాదవ్




**హోళగుంద, మార్చ్ 18,ప్రజా జ్యోతి న్యూస్–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలతో పాటు,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పరీక్ష కేంద్రంలో రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఓంకార్ యాదవ్ తనిఖీ చేశారు. రెండవ రోజు పరీక్షకు 649 విద్యార్థులకు గాను 642 మంది విద్యార్థులు హాజరయ్యారు.7 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ సుధారాణి,కబీర్ సాబ్ తెలిపారు.

## కుమ్మూరు గ్రామంలో రైతన్న మీకోసం ... అన్నదాత సుఖీభవ కార్యక్రమం



**చింతూరు మార్చి 18ప్రజాజ్యోతి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు మూడవ రోజు రైతన్న మీకోసం కార్యక్రమం కుమ్మూరు గ్రామంలో బుధవారం నిర్వహించడం జరిగింది. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ వివరించడం జరిగింది. అనంతరం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులకు మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో 20 వేల రూపాయలను ఒక్కో రైతుకు జమ చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా నేటి నుండి దివ్యాంగుల శక్తి అనే ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటుగా వారి సహాయకులకు కూడా 50% రాయితీతో బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి ఓబులునేని నరసింహారావు చౌదరి. సొసైటీ అధ్యక్షులు చిట్టిబాబు. సొసైటీ సభ్యులు అనిగి చంద్రయ్య, పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం తహసీల్దార్ కార్యాలయంలో, బుధవారం నాడు ఆరు మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలు మరియు డిటి, గ్యాస్ ఏజెన్సీ వారితో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొనడం జరిగింది.సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని గ్యాస్ అందరికీ అందుబాటులో ఉందని, ప్రజలందరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అన్ని మండలాలకు సంబంధించి హెడ్ క్వార్టర్లో, ఎమ్మార్వో ఏజెన్సీ డిటి ఎమ్మెల్యే నెంబర్లు మరియు హెల్ప్ లైన్ నెంబర్ అందుబాటులో ఉంటుంది ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే కాల్ చేస్తే పరిష్కారం జరుగుతుందని,హాస్టల్ మరియు స్కూల్ పిల్లలకు గ్యాస్ సదుపాయం త్వరగా అందించాలని, ఎవరైనా గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని బ్లాక్లో అమ్మితే కఠిన చర్యలు తప్పవని ,కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గ్యాస్ అందేలాగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియ జేయడం జరిగింది.

## రైతన్న మీకోసం వారోత్సవాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

**రుద్రవరం మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం లోనిఆలమూరు గ్రామం లో రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి రైతన్న మీకోసం వారోత్సవాలు విజయవంతంగా పూర్తి చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు రుద్రవరం మండలం ఆలమూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. రుద్రవరం మండలంలో 11319 రైతు కుటుంబాలకు గాను ఇప్పటివరకు 1632 రైతు కుటుంబాలను వ్యవసాయ శాఖ సిబ్బంది సందర్శించారని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్రఏ2047 దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని వాటిలో ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు వంటి అంశాలతో రైతులకు మేలు



చేకూర్చే దిశగా వ్యవసాయ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నప్పుడు డ్రిప్ పద్ధతిలో సాగు చేయడం వలన పంట దిగుడులు పెరగడమే కాకుండా పెట్టుబడి కూడా తగ్గుతుందని తెలిపారు కావలసిన రైతులకు తమ90% శాతం సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాలు అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయం చేస్తున్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ~~~×మీా 2.0 అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని రైతుకు కావలసినటువంటి



సమాచారం అంతా అనగా పంట నమోదు, వాతావరణ విషయాలు మార్కెట్ ధరల విషయాలు వ్యవసాయ యంత్ర పరికరాలు వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దె ప్రాతిపదికన డ్రోన్ సేవలు వంటి అనేక సేవలో ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలో వంటి మెలకువలు తీసుకుని అభివృద్ధి బాటలో పయనించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు . విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రావణి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా!..

## పోలవరం నిర్వాసితులకు 250 కోట్లరూపాయల ఆర్థికసహాయం..







### కూనవరంఅధ్యక్షులు ఎడవల్లి భాస్కర్!..

### వరరామచంద్రాపురం అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..

### ఉపాధ్యక్షులు చెలికానిఉమామహేశ్వరరావు!..

**వి.ఆర్.పురం,మార్చి18(ప్రజాజ్యోతి):** రాబోయేఉగాదిపర్వదినాన్ని పురస్కరించుకుని,మంగళగిరిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు 250 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈకార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు,శాసన సభ్యులు మిర్యాల శిరీషా దేవి,చెర్రీ బాలరాజు,బోరగం శ్రీనివాసు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పోలవరం నిర్వాసితులను ప్రత్యక్షంగా కలుసుకుని వారిసమస్యలను, అభిప్రాయాలను వివరంగా తెలుసుకున్నారు.నిర్వాసితులు గతంలో ఎదుర్కొన్నఇబ్బం దులను వివరిస్తూ,ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ఎదురైన కష్టాలను తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రఅభివృద్ధికి కీలకమని,నిర్వాసితులకు న్యాయంచేయడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టంచేశారు.గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ,నిర్వాసితుల పునరావాసం మరియు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.నిర్వాసితులు ఈసందర్భంగా తమకృతజ్ఞతను వ్యక్తంచేస్తూ,ప్రభుత్వంఅందిస్తున్న సహాయం తమకుఎంతో భరోసా కలిగించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ త్వరగా పూర్తకావాలని, తమసమస్యలు పూర్తిగా పరిష్కారమవాలని ఆకాంక్షించారు. ఉగాది పర్వదినానికి ముందు ప్రకటించిన ఈ ఆర్థిక సహాయం,నిర్వాసితుల జీవితాల్లోఒకకొత్త ఆశను నింపడమే కాకుండా,ప్రభుత్వం ప్రజలపట్ల ఉన్ననిబద్ధతను మరోసారి రుజువు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కూనవరం గ్రామశాక అధ్యక్షులు హెచ్ రవి,వెంకటాయపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, సోడే ముత్తయ్య,దారయ్య, నాయకులు చింతూరు మండలం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.


## దివ్యాంగుల సంక్షేమానికి మరో ముందడుగు

### సహాయ పరికరాల పంపిణీ



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లానియోజకవర్గం ముమ్మిడివరం మార్కెట్ యార్డ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) దివ్యాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం దివ్యాంగుల సాధికారత కోసం అమలు చేస్తున్న~~~~ పథకం కింద, ALIMCO ఆధ్వర్యంలో ఇప్పటికే నిర్వహించిన పరీక్షల ద్వారా అర్హత సాధించిన దివ్యాంగులకు పరికరాలు అందజేయబడుతున్నాయి.ఈ నేపథ్యంలో, ముందస్తు విడతలో పరికరాలు పొందని 16 మంది లబ్ధిదారులకు ఈరోజు ఎమ్మెల్యే స్వయంగా సహాయ పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో గౌరవంగా, స్వయం సమర్థులుగా జీవించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## సెన్సస్ జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి తాహసిల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి, మార్చ్ 18,ప్రజాజ్యోతి న్యూస్ :** 2027 జనాభా లెక్కలు సెన్సెస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని తాళ్లపూడి తాసిల్దార్ లక్ష్మీ లావణ్యపేర్కొన్నారు. దీనిలో భాగంగా గ్రామంలో గల ఇళ్ల వివరములు సేకరించి 150 నుండి 180 ఇళ్ల వరకు ఇమ్రేషన్ బ్లాక్ గా గుర్తించి సుమారు 800 మంది జనాభాను ఒక బ్లాకుగా గుర్తించే విషయంపై అవగాహన కల్పించేలా బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేసి జనాభా సెన్సస్ సజావుగా జరిగేలా చూడాలని వారికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ డా.చిన్నమనాయుడు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## చిడుమూరులో మైనింగ్ నిర్వహణకు కసరత్తులు

### పిసా గ్రామసభ నిర్వహించకుండా

### ప్రజలతో తెల్ల పేపర్ పై సంతకాలు చేయించిన అధికారులపై చర్యలు తీసుకోండి

### ఐటీడీఏ గ్రీవెన్స్ లో ఎ వి యస్పి ఫిర్యాదు



**చింతూరు మార్చి 18ప్రజాజ్యోతి :** ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16)ఆధ్వర్యంలో పలు సమస్యలపై చింతూరు ఐటీడీఏ పీజీఆర్ఎస్ నందు ఏపీవో వారికి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ చింతూరు మండలం చిడుమూరు గ్రామం వద్ద సర్వే నెంబర్ వన్ బై పి నందు నాలుగు హెక్టార్లలో నల్లరాయి, గ్రావెల్ క్వారీ మైనింగ్ నిర్వహించడానికి ట్రైబల్ బినామీ పేరుతో అనుమతులు ఇవ్వటానికి అధికారులు చూస్తున్నారని ఈ అనుమతులు ప్రక్రియ తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రజలకు, రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం తెలియకుండా, పిసా గ్రామసభ తీర్మానం చేయకుండా స్థానిక వీఆర్వో ,సర్వేయర్లు,మండల రెవెన్యూ అధికారులు , పంచాయతీ కార్యదర్శి తెల్ల పేపర్లపై ప్రజల తోటి సంతకాలు చేయించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన ఏపీవో కు వివరించారు. మైనింగ్ నిర్వహించాలని చూస్తున్న కొండ చుట్టూ చిడుమూరు, పాలగూడెం, కన్నాపురం, వీరాపురం గ్రామాలకు చెందిన ఆదివాసీల పట్టా భూములు, సాగు భూములు ఉన్నాయని వీరెవరికి తెలియకుండా మైనింగ్ నిర్వహించాలని చూస్తున్నారని కావున దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బినామీ వ్యక్తులకి మైనింగ్ లీజు పర్మిషన్ ఇప్పించాలని చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం ప్రకారం భూములపై సర్వ హక్కుల ఆదివాసులకే ఉంటాయని గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిల్ 11/2021 ఉత్తర్వులు ఆధారంగా షెడ్యూల్ గ్రామాల పరిధిలో రీ సర్వే ద్వారా నాన్ ట్రైబల్స్ కి ఎటువంటి హక్కులు కల్పించవద్దని ఆయన వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పలు కారణాల చేత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన నగదు రానివారికి తక్షణమే ప్రభుత్వం ద్వారా వచ్చే నగదు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. స్పందించిన ఏపీ వో సంబంధిత అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రకటన ద్వారా ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు మార్చ్ 18 (ప్రజా జ్యోతి ):** పట్టణం లో ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 40% కంటే ఎక్కువ వికలాంగత కలిగిన గ్రాఔణ పాస్ హోల్డర్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు.గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా నడిచే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ సేవల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి వారితో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం





దివ్యాంగుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలు మరియు మద్దతు, పెన్షన్ల పెంపు వంటి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ా-వీజ చైర్మన్, ఎమ్మిగనూరు దివ్యాంగులు, ఃఞా పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, శారీరకంగా దివ్యాంగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో ఒక కొత్త ఆశాకిరణం నిలిచింది

- దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- బూర్జలో దివ్యాంగ సోదరులకు ప్రారంభమైన ఉచిత బస్సు ప్రయాణం
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్





**బూర్జ , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలం నేడు ఒక మంచి కార్యక్రమానికి వేదికగా మారింది,రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకానికి బూర్జ లో ఘనంగా శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవం కేవలం ఒక పథకం ప్రారంభం మాత్రమే కాకుండా, దివ్యాంగుల జీవితాల్లో ఒక కొత్త ఆశాకిరణంగా నిలిచిందన్నారు. ఇకపై వారు విద్య, వైద్యం, ఉపాధి వంటి అవసరాల కోసం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా సులభంగా ప్రయాణం చేయవచ్చునన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దివ్యాంగులు ఇకపై తమ రోజువారీ అవసరాలను సులభంగా తీర్చుకోగలరని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అంతేకాకుండా ఈ పథకం ద్వారా దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారు సమాజంలో మరింత చురుకుగా పాల్గొనే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి అర్హుడు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. పథకం ప్రారంభంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. “ఇప్పటివరకు ప్రయాణ ఖర్చులు మా కోసం ఒక పెద్ద భారంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా జీవితాలను సులభతరం చేస్తుంది” అని పలువురు దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పథకం అమలు సక్రమంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.దివ్యాంగులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రయాణించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.మొత్తంగా బూర్జలో జరిగిన ఈ ఉచిత బస్సు ప్రయాణ ప్రారంభోత్సవం దివ్యాంగుల సంక్షేమంలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా 300 దివ్యాంగులకు భోజన సదుపాయశీ ఎమ్మెల్యే కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ , శివాల సూర్యం ,ఆర్టీసీ డి.ఎం ,డి.ఆర్.డి. ఏ పి.డి , మాజీ ఎమ్మెల్సీ పి విశ్వ ప్రసాద్ ,మార్కెట్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ ,పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి , జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గోకవరం సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 18::** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైనవైద్య సేవలతో పాటు, నాణ్యమైన ప్రమాణాలు,పరిశుభ్రత పాటించే ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమం లో భాగంగా గోకవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని కాయకల్ప(నేషనల్ క్వాలిటీ ఎస్యు రెన్స్ సర్టిఫైడ్) బృందం సందర్శించింది. బుధవారం నాడు కేంద్ర బృందం డాక్టర్ కృష్ణ చైతన్య, శ్రీనివాసరావు, నవీనా ఆధ్వర్యంలో ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఓపి విభాగం ,పేర్ల నమోదు, పరీక్షలు చేసే(కేంద్రం) యంత్రాలు, శస్త్ర చికిత్స ,గది ,పరికరాలు, ఎక్స్ రే, ఫార్మసీ విభాగాలు ,జనరల్ వార్డులు, మహిళా వార్డులు, అత్యవసర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా, పారిశుధ్యం, పచ్చదనం వంటి అంశాలపై కేంద్రం కమిటీ సమీక్షించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో గుర్తించిన అంశాలను నమోదు చేసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు, విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసరమైన చర్యలు, సిబ్బంది దుస్తులు, సమయపాలన పై వివరాలు నమోదు చేసుకున్నారు. రోగులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి గోకవరం ఆస్పత్రిలో అందించే సేవలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం ప్రభుత్వ ప్రధాన వైద్యురాలు డా.రామలక్ష్మి, డా.ఝాన్సీ రాణి,డా. భాగ్యశ్రీ, డా. మధు,డా. వైశాలి,హెడ్ నర్స్ విమల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజా జ్యోతి) :** రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని బద్వేల్ ఆర్.డి. వో చంద్రమోహన్, మైదుకూరు డి.యస్.పి రాజేంద్రప్రసాద్ తెలిపారు.బుధవారం బద్వేల్ పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి. వో చంద్రమోహన్, మైదుకూరు డి.యస్.పి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉపాధి పనులపై ప్రజలకు సమాచారం కోసం ప్రజావేదిక



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**గ్రామాల్లో ఉపాధి నిధులతో జరిగే వివిధ పనుల పై ప్రజలకు సమాచారం అందించేందుకు సోషల్ ఆడిట్ పై ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ప్రిసైడింగ్ అధికారి , ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ అడిషనల్ ఏపీడి పంచాది రాధ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి నిధులతో ఉపాధి పనులు ,పంచాయతీ రాజ్ ,ఆర్. ఎం.బి , అటవీ శాఖ , సెరికల్చర్ విభాగాలలో మండలంలో జరిగిన 1081 పనులకు సంబంధించి 23.56 కోట్లు పనులకు సంబంధించిన చెల్లింపులపై జరిగిన సోషల్ ఆడిట్ పై డి.ఆర్.పి లు వివరించారు. గత నెల 11 నుండి ఈ నెల 13 వరకు గ్రామాలలో పనులపై ఆడిట్ ఏర్పాటు చేశారు. వేతన ,మెటీరియల్ బిల్లులపై లోటుపాట్లను వివరించారు. చెల్లింపులు జరిగిన మస్టర్లలో పొరపాట్లను ,వేలిముద్రలు వేయడంలో నిర్లక్ష్యం చూపిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఫైన్ విధించారు. పూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందించడం జరుగుతుందని ఐ.పి.డి లు పి రాధా ,లోకేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి,టిడిపి.మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,నీటి యాజమాన్య సంస్థ అంబుడ్స్ మెన్ ఐ గురుమూర్తి , ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,సర్పంచులు వేణుగోపాల రావు ,బి సత్యం , ఏ.పి. ఓ పైల శ్రీనివాస్ రావు ,దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రమోహన్ ని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మరియు మునిసిపల్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కోసం సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆస్తి పన్ను పై 50% వడ్డీ మినహాయింపు

– మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజా జ్యోతి) :** ఆస్తి పన్ను పై ప్రభుత్వం ప్రకటించిన 50% వడ్డీ మినహాయింపు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం పన్నుల వసూళ్ల కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను, నీటి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, బకాయిదారులతో మాట్లాడి వెంటనే పన్నులు చెల్లించాలన్నారు.ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నందున, పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమంలో పాల్గొని రైతులకు వివరాలు వివరిస్తున్న అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు.



**అనంతగిరి మండలం. మార్చి 18. ప్రజా జ్యోతి న్యూస్. :** రిపోర్టర్ శంకర్. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమాలు మండలంలో విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ కేంద్రంలో బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు. కార్యకర్తలు అన్నదాత సుఖీభవ కార్యక్రమం రైతుల సమక్షంలో నిర్వహించగా అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సో వేరి సుబ్బారావు పాల్గొని అన్నదాత సుఖీభవ పథకము యొక్క యువరాలను రైతులకు వివరిస్తూ అన్నదాత సుఖీభవ డబ్బులు అందాయా లేదా అని రైతులను నేరుగా అడగగా అందాయాన్ని సంతోషముతో రైతులు తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంతవరకు ప్రవేశపెట్టిన పథకాలు అన్ని ప్రజలకు అందుతున్నాయని కూటమిపాలనబాగుందని గిరిజన ప్రజలు.రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు ఆర్ధిక సహాయం



**బాపట్ల మార్చి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పెద్దపులివారిపాలెం గ్రామ సర్పంచ్ అక్కల శ్రీనివాస రెడ్డి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ అవసరం ఉన్న నేపథ్యంలో మానవత్వాన్ని చాటుతూ స్థానిక నాయకులు ముందుకొచ్చారు.బుధవారం మాజీ శాసనసభ ఉపసభాపతి మరియు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి ఆధ్వర్యంలో కర్లపాలెం మండల సర్పంచులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి రూ.1,00,000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన కోన రఘుపతి, బాలిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నాయకులు ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. స్థానిక ప్రజలు కూడా సహాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన - ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల



**కనిగిరి మార్చి 18 ప్రజాజ్యోతి :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటరీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ లకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆయన హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## చాగలమర్రిలో పదవ తరగతి రెండవ పరీక్షకు హాజరైన వారి వివరాలు..



**చాగలమర్రి , మార్చి 18( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలో నిన్న జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) సెంటర్ నందు 260 మంది 253 మంది పదవ తరగతి పరీక్షలు హాజరయ్యారు, 7 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా పరిషత్ ఓరియంటల్ పాఠశాల (బాలికలు) సెంటర్ నందు 221 మందికి గాని 217 మంది పరీక్షకు హాజరయ్యారు, 4 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెంటర్ నందు 225 మందికి గాను 219 మంది హాజరయ్యారు, 6 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తం మీద మండలం నందు 706 మంది విద్యార్థులకు 689 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు, 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండలంలోని అన్ని సెంటర్ లలో పదవ తరగతి హిందీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని ఎఈవో-1 శేషశాయనా రెడ్డి , ఎంఈవో -2 న్యామతుల్ల తెలిపారు.

## నాగిరెడ్డి జనార్ధన్ రెడ్డి ని పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బద్వేలు టౌన్ 25వ వార్డు టీడీపీ ఇంచార్జి నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి కి కాలుకు శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజా సేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అట్లూరు మండల ఇంచార్జి ఎంపీపీ పోతిరెడ్డి రెడ్డియ్య, బద్వేలు మున్సిపాలిటీ టౌన్ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, పాలకొల్లు రాజా శేఖర రెడ్డి, ప్రహ్లాదు రెడ్డి, బాలి రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, బోవిళ్ళ నరసింహ రెడ్డి, గోపి రెడ్డి, కొంకుల వెంకట రమణ, గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, రామకృష్ణ రెడ్డి, రఘురామి రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు శాంతియుతంగా జరుపుకోండి.

ఎ యస్ పి. బొడ్డు హేమంత్




**చింతూరు మార్చి 18ప్రజాజ్యోతి :** రంజాన్, ఉగాది పండుగలు సందర్భంగా తమ పండుగలను శాంతియుతంగా మత సామరస్యం పాటించి శాంతియుతంగా జరుపుకోవాలని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లింలను, హిందువులను స్టేషన్ కు పిలిపించి శాంతి కమిటీ (పీస్ కమిటీ) నిర్వహించారు. సమస్యలు లేకుండా పండుగలు జరుపుకోవాలని కోరారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ విధిగా ధరించాలని కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా మాంసపు దుకాణాలను రోడ్డు పక్కన కాకుండా దూరంగా ఏర్పాటు చేయాలని కొందరు ఎ యస్ పి దృష్టికి తీసు కొచ్చారు. సంత రోజు రోడ్డు పై దుకాణాలను ఏర్పాటు చేయకుండా చూడాలని కోరారు. మహిళా సమస్యలు ఉంటే దాని దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, ముస్లిం పెద్దలు, సమరత సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా నిర్వాసితులకు రూ.250 కోట్లు

పోలవరం బాధితులకు ప్రభుత్వ భారీ ఆర్థిక సాయం
నిర్వాసితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిన నిర్ణయం
ఎడవల్లి భాస్కర్ హర్షం వ్యక్తం
ఉగాది సందర్భంగా ఆర్థిక సాయం ఊరటనిచ్చింది
గోదావరి వరద బాధితులకు కొంత ఉపశమనం
నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని
ఎడవల్లి భాస్కర్, చెలికాని ఉమామహేశ్వరరావు వ్యాఖ్య





**కూనవరం, మార్చి 18 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఉగాది పండుగ కానుకగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.250 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయం నిర్వాసితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపగా, మండల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై కూనవరం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఈ సహాయం ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు.ఉగాది సందర్భంగా ఈ ఆర్థిక సహాయం అందడం నిర్వాసితులకు పెద్ద ఊరటనిచ్చిందని, ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను కొంతవరకు తగ్గించడంలో ఇది దోహదపడుతుందని భాస్కర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితుల సంక్షేమంపై చూపుతున్న నిబద్ధత ఈ నిర్ణయంతో మరోసారి స్పష్టమైందన్నారు. మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కూనవరం గ్రామశాఖ అధ్యక్షుడు హెచ్ రవి, వెంకటాయపాలెం గ్రామశాఖ అధ్యక్షుడు రవిచంద్ర ప్రసాద్ తదితర నాయకులు ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. పోలవరం నిర్వాసితుల పునరావాసం, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి దిశగా, నిర్వాసితులకు న్యాయం చేయడంలో ఈ నిర్ణయం కీలకమైన అడుగుగా నిలుస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను ఈ నిర్ణయం మరోసారి చాటిచెప్పింది.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.

**తేది. 18/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ పాతపట్నం :** ముఖ్య మంత్రివర్యులు నరా చంద్రబాబునాయుడు హామీ..నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి దివ్యాంగులు, నాయకులు కలిసి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.పాతపట్నం నియోజకవర్గ కేంద్రం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు.శాసనసభ్యులు వారి కార్యాలయం నుండి కమలమ్మ కొట్టు జంక్షన్ వరకు దివ్యాంగులతో బస్సులో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు భోజనం చేసి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కీలక నిర్ణయంగా ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులకు అందజేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.40% పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులకు పూర్తి ఉచిత ప్రయాణం అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని





అన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.ఈరోజు గుంటూరు బస్ స్టాండ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభమవుతున్నదని తెలిపారు. గతంలో 50% రాయితీ మాత్రమే ఉండగా, ఇప్పుడు పూర్తిగా ఉచిత ప్రయాణం (జీరో ఫేర్) కల్పించడం దివ్యాంగులకు పెద్ద ఉపశమనం అని అన్నారు. నాన్ స్టాప్, సప్తగిరి, అంతర్రాష్ట్ర బస్సుల్లో 50% రాయితీ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ఎప్పటినుంచో కట్టుబడి ఉందని, తెలిపారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,000 నుండి రూ.6,000కు పెంచిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనని వివరించారు. కార్యక్రమం సందర్భంగా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.దివ్యాంగుల ఆత్మగౌరవం, స్వయం సమృద్ధి కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారికి మరింత సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుంది" అని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో తో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాగలమర్రిలో రైతన్న మీకోసం కార్యక్రమం.

**చాగలమర్రి , మార్చి 18( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఈ రోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు , ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ , మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతును స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నీటి భద్రతా, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ధరతో పంట కొనుగోలు వంటి అయిదు ప్రధాన అంశాలలో




కార్యాచరణ అమలు చేయడం జరుగుతుంది. రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకుని వాటిని ఆచరించి తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే అవకాశం కల్పించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల సలహాలు, సూచనలు పాటిస్తూ డ్రోన్ టెక్నాలజీ, ఎ. పి. ఎ. ఐ. ఎం.ఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా రైతులకు ఆధునిక పంట సాగు పద్ధతులు, కొనుగోలు సమాచారం, మార్కెట్ ధరలు వంటి అంశాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని ఫలితంగా రైతు కేవలం ఉత్పత్తిదారుడిగా కాకుండా విలువను సృష్టించే భాగస్వామిగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ లు మంజుల, రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై ప్రజలకు సమాచారం కోసం ప్రజావేదిక




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** గ్రామాల్లో ఉపాధి నిధులతో జరిగే వివిధ పనుల పై ప్రజలకు సమాచారం అందించేందుకు సోషల్ ఆడిట్ పై ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ప్రిసైడింగ్ అధికారి , ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ అడిషనల్ ఏపీడి పంచాది రాధ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి నిధులతో ఉపాధి పనులు ,పంచాయతీ రాజ్ ,ఆర్. ఎం.బి , అటవీ శాఖ , సెరికల్చర్ విభాగాలలో మండలంలో జరిగిన 1081 పనులకు సంబంధించి 23.56 కోట్లు పనులకు సంబంధించిన చెల్లింపులపై జరిగిన సోషల్ ఆడిట్ పై డి.ఆర్.పి లు వివరించారు. గత నెల 11 నుండి ఈ నెల 13 వరకు గ్రామాలలో పనులపై ఆడిట్ ఏర్పాటు చేశారు. వేతన ,మెటీరియల్ బిల్లులపై లోటుపాట్లను వివరించారు. చెల్లింపులు జరిగిన మస్టర్లలో పొరపాట్లను ,వేలిముద్రలు వేయడంలో నిర్లక్ష్యం చూపిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఫైన్ విధించారు. పూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందించడం జరుగుతుందని ఐ.పి.డి లు పి రాధా ,లోకేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి,టిడిపి.మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,నీటి యాజమాన్య సంస్థ అంబుడ్స్ మెన్ ఐ గురుమూర్తి , ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,సర్పంచులు వేణుగోపాల రావు ,బొడ్డేపల్లి సత్యం , ఏ.పి. ఓ పైల శ్రీనివాస్ రావు ,దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– కడప డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కడప డీసీసీబి చైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకం బద్వేల్ లో అట్టహాసంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి,ఆర్డీవో చంద్రమోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉగాది కానుకగా, రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మంగళగిరిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేదని, ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం విస్తరించిందన్నారు.శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుందన్నారు. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది చేకురనుందన్నారు. దివ్యాంగులకు సహయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారని తెలియజేశారు.దివ్యాంగులతో పాటు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బస్సులో జిల్లా సరిహద్దు ప్రాంతం పిపి కుంట వరకు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డిఎం,అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా సమీక్ష సమావేశంలో పాతపట్నం సమస్యలపై ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రస్తావనలు.



**తేది. 17/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ పాతపట్నం :** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పాల్గొన్నారుమొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రివర్యులును కోరారు.త్రాగునీటి సమస్య కోసం ఉద్దానం 2 పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు.మెలియాపుట్టి మండలం టాకోయి గాతలవలస వద్ద గొల్ల బంధ చెరువు మరియు పాతపట్నం మండలం లో గల ధర్మ సాగరం పనులు పూర్తి చేయాలని అధి కారులకు ఆదేశించారు. నియోజవర్గంలో పలు ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని అలాగే కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ లు కావాలని కోరారు. నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆఫ్షోర్ నిర్వాసితులకు సంబంధించిన పెండింగ్ ప్యాకేజ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వంశధార ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఇల్లు స్థలాల కేటాయింపులో ప్రతి కుటుంబానికి 5 సెంట్లు ఇవ్వాలని కోరారుఅలాగే వంశధార నిర్వాసితులకు సంబంధించిన పెండింగ్ పరిహారాలు, ప్యాకేజీలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో సహచర ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## ఫలించిన కొప్పాక జవహర్ ప్రయత్నం తాళ్లపూడి గోపాలపురం మీదగా బస్సు ఏర్పాటు





**తాళ్లపూడి ,మార్చి 18, ప్రజాజ్యోతి న్యూస్ :** చాలాకాలంగా తాళ్లపూడి నుంచి అన్నదేవరపేట, గోపాలపురం మీదుగా జంగారెడ్డిగూడెం వెళ్ళుటకు బస్సులు లేక ప్రజలు, మహిళలు వ్యయ ప్రయాసలు భరించి ప్రయాణాలు చెయ్యవలసిన పరిస్థితి ఉందని అలాగే భక్తులు ద్వారకాతిరుమల వెంకన్నను దైవదర్శనం చేసుకుందాం అని వెళదాం అంటే ఈ రూటుకు బస్సులు లేక నానా ఇబ్బందులు పడేవారిని మహిళలకు ప్రభుత్వం కల్పించిన స్త్రీశక్తి పథకం ఉపయోగంచికొనుటకు కూడా అవకాశం లేని పరిస్థితిని గమనించిన నియోజకవర్గ టిడిపి నాయకులు కొప్పాక జవహర్ స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లి పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడిన పోరాటం ఫలించింది ఎట్టకేలకు ఈ రూటుకు బస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి మండల ప్రజలు ప్రయాణ ఇబ్బందులు అర్ధం చేసుకొని ఈరూటుకు బస్సును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు ,ఆర్టీసీ అధికారులకు కృషి చేసిన కొప్పాక జవహర్ కు తాళ్లపూడి మండలం ప్రజలుధన్యవాదాలు తెలియజేశారు

# దూరదృష్టితో దివ్యాంగ శక్తి పథకం

### దివ్యాంగ శక్తి బస్సు ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి





**గుంతకల్లు మార్చి 18 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా దివ్యంగ శక్తి పథకం అమలకు శ్రీకారం చుట్టిందని గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గురువారం గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యాంగులు మరియు కూటమి ప్రభుత్వం నాయకు లు, కార్యకర్తలతో కలిసి దివ్యంగ శక్తి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత్వం కలిగిన దివ్యాంగులకు ఉచితంగా బస్సు లో ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇప్పటికే మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ఇప్పుడు దివ్యాంగు లకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించడం ప్రభుత్వం తీసు కున్న కీలక నిర్ణయంగా చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమానంగా అమలు చేస్తున్నా మని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ప్రయాణ సౌలభ్యం కలిగి వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి , మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి,ఎంపీడీవో దేవదాస్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఖాజావలి, టిడిపి నాయ కులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి.మస్తానప్ప, గుంజింది మమ్మద్ ఖాజా, షేక్ పజ్లు, ఆటో ఖాజా, జింకల జగన్నాథ్, ఎన్. రవికుమార్, నందీశ్వర్, ఓ. చంద్రయ్య, మల్లేష్, సం తోష్, అరుణ్ కుమార్, పాల మల్లికార్జున, మరియు కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు కార్యకర్తలు, దివ్యాంగల హక్కుల పోరాట సాధన సమితి అధ్యక్షురాలు పద్మ, సభ్యులు గౌరీ, శోభ, వేణు, రోజా, నరసమ్మ, సరస్వతి, మిమిక్రీ లింగమూర్తి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

### - మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ పురష్కరించుకుని రాష్ట్ర ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు , అధికార యంత్రాంగానికి , వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. ఈ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ శుభాలు , విజయాలు చేకూరాలని ,సమృద్ధిగా వానలు కురిసి పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరి జీవితంలో నూతన వెలుగులు ప్రారంభం కావాలని,చిగురించే సంతోషాలను , విరబూసే వసంతాలను అందజేయాలన్నారు.

## గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూళ్లపై డి.టి కి వినతిపత్రం



**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్బీ** కడప జిల్లా పొద్దుటూరు మండలం పరిధిలోని గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని రీసర్వే డి.టి కి ఆర్ సి పి వినతి పత్రం అందజేశారు. ప్రొద్దుటూరు పట్టణం నందు కొన్ని ఏజెన్సీల వారు వ్యాపార సముదాయలకు బహిరంగంగా విక్రస్తున్నారు దీని వలన ప్రజలకు సకాలంలో అందించలేకపోతున్నారని గ్యాస్ సిలిండర్ తీసుకుంటే రవాణాచార్జి వెనక్కి ఇవ్వాలని నియమం ఉంది కానీ ఏ గ్యాస్ ఏజెన్సీ వారు రవాణాచార్జీలు వెనక్కి ఇవ్వడం లేదు. ఇటువంటి చర్యలు నేరపరిధిలోకి వస్తాయని భావించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనుక, ఈ వినతి స్వీకరించి పూర్తి స్థాయిలో విచారించి పై చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆకస్మిక తనిఖీలు చేయాలని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు వినీయోగించాల్సిన గ్యాస్ సిలిండర్ లను వ్యాపారసముదాయలకు విక్రంచకుండా చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండ చర్యలు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి నాయకులు బాషా, ఏవాను,విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణి చేసిన: ఎర్రగుంట జయన్న



**గుంతకల్లు మార్చి 18 (ప్రజా జ్యోతి):**ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ (వైయస్ ఈరోస్) డైరెక్టర్ టి.జయన్న ఆధ్వర్యంలో సూర్య వెలుగు రిపోర్టర్ డి.ఖాజావలి చేతులు మీదుగా ముస్లిం పేద మహిళకు రంజాన్ తోఫా అందచేశారు.ఈ సందర్భంగా జయన్న మాట్లా డుతూ పవిత్రమైన రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులు సంతో షంగా కలిసి మెలిసి జరుపుకో వాలి అని తెలిపారు.గత ఇరవై సంవత్సరాలుగా అనేక సామా జిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్న యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను సూర్య వెలుగు రిపోర్టర్ డి.ఖాజావలి అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఆ భగవంతుడు తగిన శక్తి సామ ర్థ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించా రు. రంజాన్ తోఫా అందుకున్న పేద మహిళ రంజాన్ పండుగ సందర్భంగా మాకు సహాయం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు.సేవా చేయడం ఒక వరంగా భావిస్తున్నానని భవిష్యత్తులో కూడా వీలైనంత సేవా కార్యక్రమాలు చేయడాని కి సిద్ధంగా ఉంటానని తెలిపారు. సాటి మనిషి కి సహాయం చేసినప్పుడే జీవి తానికి సార్థకత ఉంటుందని జయన్న తెలిపారు.

## ఏపీ మోడల్ స్కూల్, పాతపట్నంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ బూట్ క్యాంప్ విజయవంతంగా ముగింపు.






**తేది. 17/06/2026.ప్రజాజ్యోతి న్యూస్ పాతపట్నం :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో, విద్యాశాఖ ఆదేశాల మేరకు అటల్ టింకరింగ్ ల్యాబ్ల ద్వారా నిర్వహించిన మూడు రోజుల బూట్ క్యాంప్ ఏపీ మోడల్ స్కూల్, పాతపట్నంలో విజయవంతంగా ముగిసింది. 16, 17, 18 తేదీలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ బూట్ క్యాంప్లో విద్యార్థులు డిజైన్ థింకింగ్ మరియు ఇన్నోవేషన్ పద్ధతులను అనుసరిస్తూ, సమాజంలో ఉన్న వివిధ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను సూచించే వినూత్న ప్రాజెక్టులను రూపొందించారు. ప్రాక్టికల్ ఆధారిత కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించబడింది.ముగింపు కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కుమార్ స్వామి మాట్లాడుతూ, అటల్ టింకరింగ్ ల్యాబ్లు విద్యార్థుల్లో ఇన్నోవేషన్ భావనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంటర్ సంతోష్ , అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇంచార్జ్ బి. చిన్నబాబు , పాఠశాల ప్రిన్సిపల్ కె.వి. రత్నకుమారి , వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు మరియు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది.

## దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం

### దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.



**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం ఆర్ టి సి బస్టాండ్ నందు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి బస్సులో రాజుపాలెం వరకు ప్రయాణించి దివ్యాంగులకు స్వయంగా భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే ' దివ్యాంగ శక్తి' పథకాన్ని ఉగాది కానుకగా ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో సమానంగా ప్రోత్సహించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి దివ్యాంగుడు ఆత్మవిశ్వాసంతో, గౌరవంగా జీవించేలా చేయడమే చంద్రబాబు నాయుడు సంకల్పం అని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,కడప జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. ప్రొద్దుటూరు ప్రత్యేక అధికారి ఓబులమ్మ, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, డి ఎల్ డి ఓ రామాంజనేయులు,ఆర్. టి. సి. డి.ఎమ్. గంగాధర్, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,తెదేపా కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా,తెదేపా పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,ఇవి సుధాకర్ రెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ మాజీ చైర్మన్ కామిశెట్టి బాబు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి,వద్ది బాలుడు,బచ్చల ప్రతాప్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర,జనసేన సుంకర మురళీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ ప్రజలకు శుభాన్ని చేకూర్చాలి

### - ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### - వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :**పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరికీ శుభాలను , విజయాలను చేకూర్చాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) అన్నారు. తెలుగు వారి పండుగలో ప్రాముఖ్యత కలిగిన ఉగాది పండుగ సందర్భంగా ప్రజలకు ,ప్రజా ప్రతినిధులకు ,అధికార యంత్రాంగానికి ,వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ కేవలం క్యాలెండర్ మారే రోజు మాత్రమే కాదని , మన ఆలోచనలను ,ఆశయాలను కొత్తగా నిర్దేశించుకునే సమయం అని అన్నారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరి జీవితంలో ఆయుష్షు ,సంపద ,ఆరోగ్యం ,ఆనందం అందించాలని ,ఈ పర్వదినం నుండే అందరి జీవితంలో నూతన వెలుగులు ప్రారంభం కావాలని అన్నారు. ప్రతీ ఇల్లూ కళకళలాడుతూ , సకల వృత్తాల వారు ఆనందంగా ఉండాలని ఆకాక్షించారు.

## వైభవంగా శ్రీ గోగులమ్మ ఉగాది జాతర

### అట్టహాసంగా ప్రారంభమైన జాతర




**పోడూరు, ( ప్రజాజ్యోతి ), - మార్చి-18 :** పోడూరు మండలం కవిటం గ్రామంలో భక్తుల కోర్కెలు తీర్చేందుకు కొలువైయున్న శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు బుధవారం ప్రారంభమయ్యాయి.ఉదయం 8:00 గంటల నుండి గరగళ నృత్యాలు మేళతాళాలు, బాణసంచా నడుమ అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.అమ్మవారిని ఇంటింటికి తీసుకువెళ్లగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. వీధి దీపాలు పుష్పాలంకరణతో ఆలయ ప్రాంగణం ఆకర్షిణంగా నిలిచింది. 19న ఉదయం 11 గంటల నుండి వివిధ వేషదారణలతో గరగ నృత్యములతో భారీ ఊరేంగింపు, 22న సాయంత్రం మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు. యావన్మంది భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మ వారి అన్నప్రసాదములు స్వీకరించాలని, ఈ అన్నసమారాధనకు విరాళాలు ఇచ్చుదాతలు ఆలయ కమిటి భైరెత్తి వేంకటేశ్వర శ్రీనివాస్ 9490983855, పైపూరి బాల వెంకట సత్యనారాయణ 9908407561 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఆళ్లగడ్డ మండలం తాసిల్దార్ కార్యాలయంలో, ఆరు మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలు మరియు డిటి, గ్యాస్ ఏజెన్సీ వారితో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 18 (జ.మదుసుధన్ రెడ్డి రిపోర్టర్ ):** సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని గ్యాస్ అందరికీ అందుబాటులో ఉందని, ప్రజలందరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అన్ని మండలాలకు సంబంధించి హెడ్ క్వార్టర్లో, ఎమ్మార్వో ఏజెన్సీ డిటి ఎమ్మెల్యే నెంబర్లు మరియు హెల్ప్ లైన్ నెంబర్ అందుబాటులో ఉంటుంది ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే కాల్ చేసి పరిష్కారం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..హాస్టల్ మరియు స్కూల్ పిల్లలకు గ్యాస్ సదుపాయం త్వరగా అందించాలని, ఎవరైనా గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని బ్లాక్లో అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గ్యాస్ అందేలాగా కృషి చేస్తుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం.



**శిరివెళ్ళ మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామంలో గల శివాలయం నందు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో గోవిందపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ్ సహకార్యవాహ రామాంజనేయులు గారు మహానంది ఖండ సహకారవాహ ప్రతాపరెడ్డి గారు స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులంతా ఐక్యంగా ఉండాలి ఉగాది పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలియజేశారు.

## కంబదూరు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ లోకేష్ కుమార్

మండల ప్రజలు ప్రశాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని సూచన..



**కంబదూరు మార్చి :18(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండల ప్రజలకు, మహిళల కు, ఉద్యోగులకు,అనధికారులకు, ప్రజా సంఘాల నాయకులకు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ముందస్తుగా పరాభవ నామ తెలుగు సంవత్సరాది, శ్రీరామనవమి పర్వ దిన శుభ సందర్భంగా స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు.ఉగాది పండుగ సందర్భంగా సంప్రదాయబద్ధమైన నాటికలు, కళలు ఆడుతూ సంతోషంగా, ఉల్లాసంగా జరుపుకుని కుటుంబ సభ్యులతో సంతోష ఘడియలు గడపాలని ఆయన కోరారు. అలా కాకుండా చట్టవిరుద్ధ కార్యక్రమాలు అయిన మట్కా, పేకాట, బిల్లాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాల వెనుక ఉన్న సూత్ర దారులపై కూడా కఠినంగా వ్యవహరిస్తానని ఆయన ఘంటాపథంగా చెప్పారు.మండలంలోని 42 గ్రామాలలో అటువంటి వారిపై సమాచార సేకరణ కోసం నిఘా ఉంచామని, కనుక శాంతియుత వాతావరణంలో పండుగ ను జరుపుకోవాలన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ఒక వరం అని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు కోవెలకుంట్ల



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 18 :** మండలం భీమునిపాడు గ్రామ నివాసి అయిన భోధనం. బాల నాగన్న ఈ సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని మనం నాలుగో సారి ముఖ్యమంత్రి అయిన గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని భోధనం. బాల నాగన్న అన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు వారికి ప్రత్యేకమైన మర్యాద మరియు గుర్తింపు ఇస్తూ ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర మౌలిక సదుపాయాలు, మరియు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు, బనగానపల్లె నియోజకవర్గపు శాసనసభ్యులు, గౌరవనీయులు, శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారికి ఈ నియోజకవర్గంలోని దివ్యాంగుల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ రాబోయే రోజుల్లో దివ్యాంగులకు రాజకీయాల్లో కూడా రిజర్వేషన్ కల్పించి వాళ్ళ అభివృద్ధికి మనమందరము కృషి చేయాలని కోరారు,

## పినపాక గ్రామంలో రైతన్న మీ కోసం..!!

**జి.కొండూరు:( మార్చి 18,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలో ని పినపాక గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు ప్రతి రైతు ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ నిధులు అందాయా లేదా అని ఆరా తీశారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు.ఆలాగే శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి రైతుల సమస్యలను తీసుకుని వెళ్ళగానే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి రైతులకు అండగా నిలిచారన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, మాజీ సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు వాకదాని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, బూత్ కన్వీనర్ బొట్టు వినోద్ కుమార్, రైతులు నక్కనబోయిన కృష్ణారావు, వేములకొండ వేణుగోపాలరావు, ఆర్ల నరసింహారావు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవల్లిక మరియు తదితరులు పాల్గొన్నారు





# రాచమల్లు గురివింద ఆరోపణలు మానుకోవాలి

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**





**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను, తన కుమారుడు శనగల కొనుగోలు విషయంలో అవినీతి చేశామని మాజీ ఎమ్మెల్యే మాట్లాడటం అవివేకమన్నారు. దాదాపు 9 కోట్ల శనగల కొనుగోలు జరిగిన నేపథ్యంలో సుమారు 12 కోట్ల అవినీతి ఎలా సాధ్యమో ఆలోచించాలని సూచించారు. అయినా ప్రస్తుతం వున్నది వైసీపీ ప్రభుత్వ పాలన కాదని, కూటమి ప్రభుత్వంలో ఆరోపణలు వస్తే సొంత నేతలను కూడా దూరం పెడతారని, దానికి ఉదాహరణ ఎంపీ పుట్ట మహేష్ ఘటనే అని తెలిపారు. వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఎన్ని ఆరోపణలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. డిస్టిలరీల నుండి మద్యం బాటిళ్ళు సరఫరా చేసి అవినీతి చేసిన చరిత్ర వైసీపీదే అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే వైసీపీ నేతలందరూ లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయారని విమర్శించారు. ప్రొద్దుటూరులో చర్చి భూములు, మైలవరం కాలువ భూముల ఆక్రమణ దారులెవరో ప్రజలకు తెలుసన్నారు. తన గురించి, తన కుటుంబం గురించి తెలుసుకో వాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరిని అడిగినా చెబుతారని స్పష్టం చేశారు. రాచమల్లు మరో 50 సంవత్సరాలు జీవించే అవకాశం ఉందని, రాబోయే 50 ఏళ్లలో తాను గానీ, తన కుమారుడు గానీ అవినీతి చేసినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

## రంజాన్ మాసపు ఇఫ్తార్ విందు కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం నాడు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా ఆధ్వర్యంలో రంజాన్ మాసపు ఇఫ్తార్ విందులో ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాత మసీదు, జామియా మర్కస్ మస్జిద్ లో రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్ విద్యుత్ శాఖ శివశంకర్ భాష పారిశ్రామిక వేత్త టీఎంసీ వేణుగోపాల్, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, త్రినేత్ర మోహన్ రెడ్డి, వినోద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ రామకృష్ణ, భార్గవరామయ్య, భాష, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ మల్లేశ్వర్ రెడ్డి పాస్టర్ రాజు హకీమ్ మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ శాలువతో సత్కరించి ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ ఎం యుగంధర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత విశిష్ట కలిగిన మాసం అల్లా వారికి ఇచ్చిన ఒక గొప్ప వరం దానధర్మాలకు ఉపవాసాలకు నమాజులకు విశిష్టమైనది తెలుపుతూ నేడు పాత మసీదులో ఇఫ్తార్ విందులో హిందువులు క్రిస్టియన్స్ ముస్లిమ్స్ పాల్గొని సోదర భావంతో స్నేహభావంతో కలిసి చేసుకోవడం ఐక్యతకు సమానత్వానికి నిదర్శనం అన్నారు.ఇస్లాంలో సోదర భావంతో అందరూ కలిసిమెలిసి ప్రేమతో పరస్పర సహకారంతో శాంతియుతమైన జీవనం గడుపుతూ సమాజం హితం కు ఆదర్శంగా నిలవాలన్నా సందేశాన్ని తెలుపుతున్నది అన్నారు. ఈ సందర్భంగా మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ ఏ సమాజమైనా బాగుపడాలంటే ఆ సమాజము నందు సమానత్వం ఐక్యమత్యం రెండు ఉండాలి మనం భారతీయులం దైవాన్ని ఆరాధించే మార్గాలు వేరైనా భగవంతుడు ఒక్కడేనని మన అందరి ఐకమత్యానికి మారుపేరు రంజాన్ మాసపు ఇఫ్తార్ విందు అని తెలియజేశారు.

## నవోదయ ప్రవేశ పరీక్షల్లో 90 మార్కులు సాధించిన వడ్డే తరుణ్ తేజ్...



**కంబదూరు మార్చి 18(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండల కేంద్రానికి చెందిన వడ్డే మారుతి ప్రసాద్ కుమారుడు వడ్డే తరుణ్ తేజ్ అనే విద్యార్థి నవోదయ ప్రవేశ పరీక్షల రాసి, 90 మార్కులు సంపాదించుకుని, 00121 ర్యాంక్ సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు.. ఈ విద్యార్థి మారుతి విద్యామందిర్ పాఠశాలలో 5వ తరగతి చదువుతూ, నవోదయ ప్రవేశ పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొందారు.. ఈ సందర్భంగా ఈ విద్యార్థి కృషిని ం పట్టుదలను,,, ఆ పాఠశాల యాజమాన్యపు ం తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నమ్మకానికి పురస్కారం..రాచమల్లు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం.



**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** బుధవారం సాయంత్రం కొవ్వూరు గ్రాండ్ లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కౌన్సిల్ సభ్యులకు కుటుంబ సమేతంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ ఓడిపోగానే పార్టీకి వెన్నుపోటు పొడవకుండా, ప్రత్యర్థులు ఎన్నో కుయుక్తులు పన్నినప్పటికీ నమ్మకానికి నిదర్శనంగా వై.యస్.ఆర్.సి.పి వైపే నిలబడిన ఇలాంటి కౌన్సిలర్లు వ్యక్తిత్వంలో ఎంతో గొప్పవారని అన్నారు. అలాగే ఈ 5 సంవత్సరాలు ప్రజా శ్రేయస్సుకోసం కౌన్సిల్ సభ్యుల కృషి అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పుర ప్రజలు గర్వించదగ్గ ప్రజాసేవ చేయడం తమ అదృష్టమని అభివర్ణించారు మరియు ఈ 5 సంవత్సరాలలో జరిగిన వారి అనుభవాలను, తీపిగుర్తులను ఒకరినొకరు పంచుకుంటూ ఆద్యంతం సంతోషకర వాతావరణంలో వీడ్కోలు సమావేశం జరుపుకున్నారు.

## ఉగాది రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేసిన కడప జిల్లా ఎస్పీ.




**మార్చి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు "శ్రీ పరాభవ" నామ ఉగాది మరియు రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందని, ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమని అర్థం ఉందని తెలిపారు. ఉగాది మంచి ఆరోగ్యం, సంపద, ఆనందం, ఉల్లాసాన్ని ఇవ్వాలని, తలపెట్టే కార్యాలు నిర్విఘ్నంగా పూర్తికావాలని, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆకాంక్షించారు.రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ పేర్కొన్నారు. ఈ ఉగాది, రంజాన్ పండుగలు కడప జిల్లా ప్రజల సమైక్యతకు మరియు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఆకాక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కాయాకల్ప అధికారులు



**గోపవరం మార్చి 18 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జఎజ) ను కాయాకల్ప స్టేట్ ఎక్స్టెర్నల్ అసెస్మెంట్ అధికారులు జాయింట్ డైరెక్టర్ డా.జనార్దన్ మరియు , డా.విజయ్ పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి సేవలు నాణ్యతను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పరిశుభ్రత నిర్వహణ. సిబ్బంది పనితీరు తదితర అంశాలనుసమగ్రంగాపరిశీలించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సుబ్బారెడ్డి,డా. ఆది శ్రీకాంత్ మరియు ఇతర వైద్యులతో కలిసి వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగులకు సమయానికి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రతను కచ్చితంగా పాటించాలని. సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఔషధాల నిల్వలు, శానిటేషన్ పరిస్థితులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులకు దిశానిర్దేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు డాక్టర్ భారతి సాగర్ డాక్టర్ మన్సూర్ . ఆసుపత్రి సిబ్బంది, శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అత్యున్నత 'కళారత్న' పురస్కారానికి బీసీ రాజారెడ్డి ఎంపిక



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 18 :** రాష్ట్ర ప్రభుత్వం తెలుగు నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది రోజున వివిధ రంగాల్లో నిష్టాన ్ణతులైన (కళ, సామాజిక సేవ, సాహిత్యం, సంగీతం, గాత్రం ) వారికి అందించే ప్రతిష్టాత్మక కళారత్న (హంస), ఉగాది పురస్కారాలను ప్రకటించిన జాబితాలో ఉమ్మడి జిల్లాలో నంద్యాల జిల్లా నుంచి సామాజిక సేవకుడు ,శ్రీ అరుణ భారతి సాహితీ సంస్థ వ్యవస్థాపకులు బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కళారత్న పురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే రాష్ట్ర ప్రభుత్వ ఉగాది వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయన

ఈ పురస్కారాన్నీ అందుకోనున్నారు.

**సాహితీ,సామాజిక సేవాతత్పరుడు బీసీ రాజారెడ్డినంద్యాల జిల్లా**

బనగానపల్లె పట్టణానికి చెందిన బీసీ రాజారెడ్డికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమాజ సేవకుడిగా మంచి పేరుంది. ఈయన గతంలో బనగానపల్లెకు సర్పంచిగా సేవలందించి ఉత్తమ పంచాయితీగా తీర్చిదిద్దారు. అదే విధంగా శ్రీ అరుణ భారతీ సాంస్కృతిక సాహితీ సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. 34 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేసి పేదలకు అండగా నిలిచారు. అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతి ఏడాది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అంధులకు ప్రతి నెలా సొంత నిధులతో పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఏటా రూ.4 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేస్తూ విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో ఉచితంగా తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు దాహార్తిని తీర్చారు. ఆయనకు ఉగాది పురుస్కారం ప్రకటించడంపై పలువురు అభినందనలు తెలియజేశారు.
































































Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,